17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం | 14 జనవరి 2024 | పేజీలు 10

కథనం-1

## అతగాడి అడ్డమైన పనులకు సైన్యంగా ఓ ముఠా

- ఆ మండల కేంద్రంగా ఈ డిక్ ఆగడాలు
- రెండు రాష్ట్రాల పలువురు నేతలు తన వద్ద మేతలేనంటూ అవాకులు
- ఎమ్మెల్యే, మంత్రుల కాన్వాయ్‌ని తలదన్నేలా వాహనాల్లో రాకపోకలు
- బహిరంగంగా బురిడీ కొట్టిస్తున్నా ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నతాధికారులు
- ఇది రైస్ పుల్లింగ్ డిక్ డాన్ మోసాలు

ఈ సమాజంలో అన్నిటికన్నా డబ్బు సంపాదించడం చాలా ఈజీ.. చేయాల్సిందల్లా బాగా సంపాదించుకున్న అత్యాశ ఉన్న వారిని వెతికి పట్టుకోవడమే అంటూ బ్లఫ్ మాస్టర్ అనే ఓ సినిమాలో డైలాగ్ వినే ఉంటాం. తన వద్ద ఓ అద్భుతమైన శక్తి గల కలశం ఉందని, ఆ కలశాన్ని మధ్యలో పెట్టి చుట్టూ బియ్యపు గింజలు వేస్తే ఆకర్షిస్తూ ఓంకారం ఆ హామ్ అంటూ శబ్దం వస్తే ఉన్నఫళంగా చక్రవర్తి అవుతాడనే మాయమాటలు చెప్పి ఉన్నవారి వద్ద డబ్బు కాజేసే బ్లఫ్ మాస్టర్‌ను ఆ సినిమాలో చూసాం. అందుకు ఏ మాత్రం తీసిపోని విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూడా ఓ బ్లఫ్ మాస్టర్ ను చూస్తున్నామని కొందరు ప్రముఖులు మేజర్ న్యూస్‌కు విశ్వసనీయ సమాచారం.

పుట్టపర్తి, మేజర్ న్యూస్



# బ్లఫ్ మాస్టర్!

04 పేజీలో

### మాయమాటలే పెట్టుబడి... అమాయకులే టార్గెట్..

### స్వల్పకాలంలోనే రూ.కోట్లకు అధిపతిగా

సామాజిక సమతా సంకల్పంలో భాగంగా

# జన్ భాగిదరి కార్యక్రమాలు నిర్వహించాలి



**జిల్లాలో విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** సామాజిక సమతా సంకల్పంలో భాగంగా జన్ భాగిదరి కార్యక్రమాలు నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సామాజిక సమతా సంకల్పం లో భాగంగా జిల్లాలో జన్ భాగిదరి కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడలోని స్వరాజ్ మైదాన్ లో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారన్నారు. ఇందులో భాగంగా ఈనెల 9వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జిల్లాలో వివిధ కార్యక్రమా లను నిర్వహించాలన్నారు. అందులో భాగంగా ఈనెల 9వ తేదీ నుంచి ఇప్పటివరకు జిల్లాలోని 663 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సిటిజెన్ల రిజిస్ట్రేషన్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయడం, సోషల్ అవేర్‌నెస్ క్యాంపులు మరియు ఫ్లెక్సీ బోర్డుపై సంతకాలు చేయడం లాంటి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగింద న్నారు. ఈనెల 17వ తేదీన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు సుందరీ కరణ మరియు పూలమాల వేయడం చేయాలన్నారు. ఈనెల 18వ తేదీన అన్ని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతా లలో మానవహారాలు ఏర్పాటు చేయాలని, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో మారథాన్

మిగతా 02

## నిబంధనలు ఆమెకు గులాం

- యథేచ్ఛగా గులాంగిరి
- తమ వారికే ప్రభుత్వ స్థలాలను అందిస్తూ దోపిడి



**పుట్టపర్తి, మేజర్ న్యూస్**

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆధ్యాత్మిక కేంద్రానికి చెందిన ఓ హౌసింగ్ ఏఈ పేరు మోసిన ఇంజనీర్‌గా వ్యవహరిస్తూ తమ అనుచర గణానికి ఇళ్ళను కేటాయిస్తూ ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగిస్తోంది. ప్రభుత్వం కులం చూడం, మతం చూడం, పార్టీ చూడం అని ప్రగల్భాలు పలుకుతుంటే

మిగతా 03

వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి

## పల్లకీ సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అధికారి ద్వారకా నాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకు లు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే నరసింహస్వామి వారికి విశేష పూజలు జరిపారు. ఆలయ మూలమూర్తికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాలతో అలంకరణ, విశిష్ట అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసా దాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు తీర్చారు. సతీ సమేత శ్రీవారి

మిగతా 02

## 16న పాలసముద్రంకు ప్రధాన మంత్రి రాక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఈ నెల 16న భారత ప్రధాని నరేంద్రమోడి రానున్నట్లుగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. పాలసముద్రం వద్ద నిర్మించిన నాసన్ భవనాలను ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. 16 ఉదయం ప్రధాని చేరుకొని కార్యక్రమాలనం తరం తిరిగి ఢిల్లీకి వెళ్లనున్నారని, అందుకు అవసరమైన భద్రతచర్యలు హెలిప్యాడ్ ఏర్పాటు వంటి అంశాలపై అధికారులతో చర్చించడం జరిగింది.



## సామాజిక సమతా సంకల్పంలో భాగంగా జన్ భాగిదరి కార్యక్రమాలు నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

రక్తదాన శిబిరాలు, జిల్లా స్థాయి ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, కలెక్టర్లను రెవెన్యూ భవనంలో జిల్లా సమావేశం నిర్వహించాలన్నారు. 19వ తేదీన 125 అడుగుల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారని, ఈ కార్యక్రమాన్ని అనంతపురం కలెక్టర్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించాలన్నారు. ఇందులో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక సమతా సంకల్పంలో భాగంగా జన్ భాగిదరి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఆయా శాఖల అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకీ సేవ

మొదటి పేజీ తరువాయి

ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి, భాజా భజంత్రీల నడుమ నరసింహ స్వామిని ఆలయం చుట్టూ చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. శ్రీవారికి ప్రాకారోత్సవం నిర్వహించి, భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపం వద్ద కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, సమస్త భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షురాలిగా బట్టా అనిత





యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని టిడిపి మహిళా విభాగ అధ్యక్షురాలుగా బట్ట అనితను ప్రధాన కార్యదర్శిగా జోగి రెడ్డి ఈశ్వరమ్మను ఉపాధ్యక్షురాలుగా పత్తికొండ అరుణను ఎంపిక చేసినట్లు శనివారం తాడిపత్రి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జెసి అస్మిత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. వీరు మాపై నమ్మకం ఉంచి మాకు బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రంగయ్య, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇన్చార్జ్ అలవకుండా చందు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడి కార్యకర్తల సమ్మె

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఆవరణలో గత 32 రోజులుగా వారి వివిధ డిమాండ్లపై నిర్వర్తిక సమ్మెను నిర్వహించారు. వారు నినాదాలు చేశారు. అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లపై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందంటూ అంతేకాక ఆయా అంగన్వాడి సెంటర్ల వద్ద విధులకు హాజరు కాలేదని కాలేదని నోటీసులు అంటించడం దారుణమని వార్తలు మా న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేంతవరకు ఈ సమ్మె కొనసాగిస్తామని వారన్నారు.

## యాడికిలో సంక్రాంతి శోభ...

### ప్రజలతో కిటికిటలాడుతున్న అంగళ్లు



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు తుప్పలు, దుకాణాలు, రెడీమేడ్ షాపులు, చీరల అంగళ్లు ప్రజలతో కిటికిటలాడిపోతున్నాయి. కొత్త అల్లుళ్లతో తోడికోడళ్లతో ఇది దుకాణాలు ప్రజలతో కిటికిటలాడిపోతున్నాయని చెప్పవచ్చు. సంక్రాంతి సెలవులు కావడంతో స్కూలు సెలవులు ఇవ్వడంతో బ్యాంకులు తో పాటు సెలవులు ప్రకటించడం ఈ నాలుగు రోజులు వివిధ పల్లె గ్రామాలతో పాటు యాడికి సంక్రాంతి శోభ నెలకొంది అని చెప్పవచ్చు. కొత్త ధాన్యాలతో కోడి పందాలతో పల్లెల్లో వివిధ రకాలైన రుచికరమైన వంటకాలు వంటకాలు ఇంటి ముంగిట గొబ్బెమ్మలతో పల్లెపరుచుల పాటలతో యాడికి మండలం సంక్రాంతి శోభ నెలకొంది అని చెప్పుకోవచ్చు. నేడు భోగి మంటలు రేగిపండ్లకు గిరాకీలు ఇంట్లో చిన్నారులను తమ వారి గడపల పై కూర్చోబెట్టి రేగు పళ్ళు వారి తలపై పోయడం వల్ల ఎంతో శుభం జరుగుతుందని ప్రజలు నమ్మకం మొత్తం పైన సంక్రాంతి అంటే పల్లెల్లోనే జరుపుకోవడం ఆనందంగా గడపడం విశేషం.

### పూలకుంట సర్పంచ్ భర్త రమేశ్ మృతి... నివాళులర్పించిన మెట్టు గోవిందరెడ్డి

డి హిరేహాల్, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండలం పూలకుంట గ్రామంలో వైసీపీ సర్పంచ్ రాధమ్మ భర్త రమేష్ స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకొన్న ఎపిఐఐసి చైర్మన్, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి రమేశ్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట మండలం వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### మా సహనాన్ని పరీక్షించొద్దు....

## అంగన్వాడీల జల దీక్ష



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఉరవకొండలో సిఐటియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు జల దీక్ష చేపట్టారు. శనివారం మండల పరిధిలోని లత్తవరం సమీపంలో ఉన్న హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ కృష్ణాజిల్లాలో జల దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మా జీవో ప్రతులను నిమజ్జనం చేశారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కడుపు నింపేలా వేతనాలు పెంచాలని శాంతియుతంగా నిరసన చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్ కక్ష కడుతున్నారని మండిపడ్డారు. 33 రోజులగా దీక్ష చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఆక్రోశించారు. అంగన్వాడీలను తొలగిస్తామంటున్న ముఖ్యమంత్రి జగన్ ను రాబోయే ఎన్నికల్లో అంగన్వాడీలే ఆయన్ను ఆ పదవి నుంచి తొలగించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు . సమస్యలు పరిష్కరించకుండా చర్చల పేరుతో ప్రభుత్వం దాటవేత ధోరణి ప్రదర్శించడం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. మేము ఎస్మా పరిధిలో ఉన్నామని నోటీసులో పేర్కొన్న గడువు ముగియగానే తొలగిస్తామని బెదిరింపులకు దిగుతున్నారని, అలాంటి తాటాకు చప్పుళ్ళు కు బెదిరేది లేదని అంగన్వాడీలు తేల్చి చెప్పారు. తక్షణమే వేతనాలు పెంపుపై ప్రభుత్వం నిర్దిష్టమైన హామీ ఇవ్వకపోతే పండుగ తరువాత నిరవధిక దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్. మధుసూదన్, అంగన్వాడీలు వరలక్ష్మి, రంగమ్మ, జ్యోతి, జయమ్మ, వెంకటలక్ష్మి, రబియా, గీత, శివగంగ, మస్తానమ్మ, ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షులుగా గాదిలింగప్ప గౌడ్



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణానికి చెందిన ఈడిగ జిల్లా ఉపాధ్యక్షుడిగా గాదలింగప్ప గౌడులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని రాష్ట్ర ఈడిగ సాధికార కమిటీ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్ మరియు పార్లమెంట్ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన విడిగా సాధికార కమిటీ అధ్యక్షులకు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కాలం శ్రీనివాసులు అమర్నాథ్ గౌడ్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను చెప్పడానికి పేరు పెట్టి ఈ ప్రభుత్వంలో బీసీలను అలగదొక్కడమే కర్తవంగా పెట్టుకున్న సైకో జగన్మోహన్ రెడ్డి 56 కార్పొరేషన్ ఏర్పాటు చేసి కనీసం ఏ ఒక్కరికి కూడా కార్యాలయం లేకుండా చేశాడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 లో ముఖ్యమంత్రి చేయాలని ఉద్దేశంతో మనమందరం సైనికుల్లా పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందన్నారు. అనంతరం జిల్లా ఈడిగ సాధికార కమిటీ ఉపాధ్యక్షులు గాదలింగేశ్వర గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవి కట్టబెట్టినందుకు పార్టీకి మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సాధికార కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణం లో ఎన్ హెచ్ 44 పక్కన ఉన్నటువంటి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో శనివారం కావడంతో వేకుము జామున నాలుగు గంటల నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు, అర్చనలు చేసి స్వామివారిని అలంకరించారు. అనంతరం ఆలయ గురు స్వాములు మాట్లాడుతూ శ్రీ హరిహరపుత్ర దేవాలయంలో మాల ధరించి దీక్ష చేసిన స్వాములు అందరూ ఆయు ఆరోగ్యంగా ఉండటమే గాక వారి కుటుంబాలను ఎంతటి బాధలు ఉన్నా స్వామివారిని దర్శించుకున్న వారికి పటాపంచలై వారి జీవితాల్లో వెలుగులు నింపుతాడని భక్తుల విశ్వాస నమ్మకమని భక్తాదులు అయ్యప్ప మాల ధరించిన వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి పక్షాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

### చర్చల పేరుతో కాలయాపన వద్దు

### - సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎన్ లోకేష్



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శనివారం కూడా కొనసాగింది. అందులో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటో పెట్టి అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని భజన చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎన్ లోకేష్ మాట్లాడుతూ 33వ రోజు కూడా సమ్మె కొనసాగుతూనే ఉందని, నిన్న మంత్రులు బృందంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో వారు అడుగుతున్నటువంటి ప్రధానమైన డిమాండ్లు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ వాటిని చర్చించకుండా మేము అన్ని చేసాము మీరు విధుల్లో చేరకపోతే వేరే వాళ్లను తీసుకుంటామని బెదిరించడం చాలా దుర్మార్గం అన్నారు. మీరు ఎప్పుడైతే ప్రధానమైన డిమాండ్లు పరిష్కరిస్తారో అప్పుడు సమ్మె విరమింప చేస్తారు లేనిపక్షంలో మరింత ఉదృతంగా సమ్మె కొనసాగుతుందని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనురాధ, రూప, లలితమ్మ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లోకేష్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున, గంగాధర మరియు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు సేవ చేయటంలో వాసవి క్లబ్ ముందంజ

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పేద ప్రజలకు సేవ చేయుటలో వాసవి క్లబ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని మాజీ వాసవి క్లబ్ డైరెక్టర్లు కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు, దేవతా కృష్ణమూర్తి, అంబటి బద్రీనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వాసవి దేవాలయంలో ఇంటర్నల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవత నాగ సత్య శ్రీనివాస్, జోనల్ చైర్మన్ రెడ్డి వంశీ రామ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్-2024 నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షులుగా మోకా రవికుమార్, కార్యదర్శిగా ఎమ్మెస్. వినయ్, కోశాధికారిగా కాకుమాని వెంకట సాయి లను ఎంపిక చేసి అధికార పూర్వకంగా ప్రకటించారు. అనంతరం దేవత నాగ సత్య శ్రీనివాస్ రెడ్డి వంశీరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే వాసవి క్లబ్ వివిధ సేవా కార్యక్రమాలను చేయుటలో ముందంజలో ఉందని, నూతన కమిటీ కూడా ధర్మవరంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించి, పేద ప్రజలకు సేవ చేయాలని వారు తెలియజేశారు. తదుపరి నూతన కమిటీ వారిచే ప్రతిజ్ఞ తో కూడిన ప్రమాణ స్వీకారోత్సవమును నిర్వహించారు. నూతన కమిటీగా ఏర్పడిన మోకా రవికుమార్, వినయ్, కాకుమాని వెంకట సాయి మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ క్లబ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్ నూతన కమిటీ పేరిట ప్రత్యేక పూజలను అర్చకులు ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన రమేష్‌రెడ్డి రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్

### ఉత్సాహంగా పాల్గొనున్న 56 క్రికెట్ టీములు..

### రసవత్రంగా కొనసాగిన మొదటి క్రికెట్ మ్యాచ్లు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలోరాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు శనివారం నిర్వహించారు. ముందుగా రమేష్ రెడ్డి టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ గేమ్స్ లో గెలుపోటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలి తప్ప పంతాలకు వెళ్లకూడదని ఆయన అన్నారు . అనంతరం క్రికెట్ మ్యాచ్ పెన్నా సిమెంట్ వర్సెస్ తాడిపత్రి జర్నలిస్ట్ టీం మ్యాచ్ చాలా రసవత్రంగా కొనసాగింది. మొదటగా బ్యాటింగ్ ఎంచుకున్న పెన్నా సిమెంట్ 12 ఓవర్లలో 74 రన్నులు చేసి తాడిపత్రి జర్నలిస్ట్ టీము ముందు 75 రనుల లక్ష్యాన్ని ఉంచింది. బ్యాటింగ్ మొదలుపెట్టిన జర్నలిస్ట్ టీమ్ మొదట్లో తడబడింది 12 బాల్స్ కు 14 రన్నులు చేయాల్సి ఉండగా రెండు బాల్స్ రన్స్ రాకపోవడంతో మ్యాచ్ రసవత్రంగా మారింది 10బాల్స్ కు 13రన్నులు కావాల్సి ఉన్నాయి దింపి కార్తీక్ బ్యాటింగ్ కు దిగాడు మొదటి బాల్ డాట్ కావడంతో వీక్షకులకు మరి కాస్త టెన్షన్ మొదలైంది 9 బాల్ కి సిక్స్ కొట్టడంతో 7 బాల్స్ కు 8 రన్నులకు చేరాయి . బోలర్ మళ్లీ వైడ్ వేయడంతో 8 బాల్స్ కు 7 రన్నులకు చేరాయి. ఫోర్ కొట్టడంతో ఓవర్ మిగిలి ఉండగానే 6 వికెట్ల తేడాతో మ్యాచ్ జర్నలిస్టు టీం గెలిచారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ కార్తీక్ కైవసం చేసుకున్నారు.

# నిబంధనలు ఆమెకు గులాం

మొదటి పేజీ తరువాయి

ఈమె మాత్రం సర్వే నంబర్ 463, 320 పరిధిలో ఇష్టానుసారంగా తమ కులానికి చెందిన వారికే స్థలాలను అందించి కనీస అర్హత లేని వారికి ఇళ్లను కేటాయించిందని పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిం దని మొత్తం ఊరు కోడై కూస్తోంది. భూ దందాలకు పాల్పడి అక్రమ సంపాదన లక్ష్యం పెట్టుకుని తనకంటూ ప్రత్యేక స్థాయిని చేరుకుంది.

## 21న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కటిక పేదరికాన్ని ఎదుర్కొని, కష్టపడి చదివి ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించి, తోటి సమాజంలో తన మాదిరిగా పేదరికంతో విద్యకు దూరం కాకూడదు, మద్యలోనే విద్యను ఆపకుండా, వారి వారి భవిష్యత్తు ఉజ్వల భవిష్యత్తుగా మార్చాలన్న దృడమైన సంకల్పంతో కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలో ఉన్న పేద కుటుంబాలకు చెందిన ఆణిముత్యాలకు నేను అండగా ఉండి చదివిస్తానని ముందుకొచ్చిన ఆ ఉపాధ్యాయుడే బద్దే నాయక్. తనకు వచ్చిన నెల జీతంతో సగం జీతం పేద విద్యార్థుల చదువుల కోసం, పేదల ఆరోగ్య ఖర్చుల కోసం, ఆపదలో ఉన్న ప్రతి పేదోడికి ఆపన్న హస్తం వలె గత కొన్నేళ్లుగా ఆర్థిక సాయమందించి ఆపద్బాందవుడిలా నిలిచాడు ఆ ఉపాధ్యాయుడు బద్దేనాయక్. మదర్ థేరీసా, మాజీ ప్రధాని స్వర్గీయ అబ్దుల్ కలాం వంటి మహానుభావులను స్ఫూర్తితో అడుగుజాడలో నడిచి మరొక అడుగు ముందుకు వేసి, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ను ఈ నెల అనగా జనవరి 21న ప్రారంభించి, మరిన్నీ సేవలను సమాజానికి అందించడానికి కంకణం కట్టుకున్న నా శిష్యుడు బద్దే నాయక్ కు దైవ సంకల్పం పుష్కలంగా లభించాలని కోరుకుంటూ, ప్రారంభోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని మేధావులు, ప్రజా సంఘాల నాయకులు విరివిగా తరలి రావాలని సవినయంగా విజ్ఞప్తి చేశారు.




## టిడిపి కార్యకర్త కుటుంబానికి రూ.15వేలు ఆర్థిక సాయం అందించిన కాలవ శ్రీనివాసులు

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం గలగల గ్రామంలో 9వ తేదీన గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు ఉచ్చవ్వ వన్నూరు స్వామి అనారోగ్యం కారణంతో మరణించడం జరిగినది. విషయం తెలుసుకున్న రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ మంత్రివర్యులు కాలవ శ్రీనివాసులు ఆ గ్రామానికి వెళ్లి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ కుటుంబానికి 15000 రూపాయలు సహాయం చేయడం జరిగినది. అలాగే కుతుర్లను ఎన్టీర్ ట్రస్ట్ ద్వారా చదివించేందుకు ఏర్పాటు చేస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న, కేపీ దొడ్డి నాగరాజు, టి రాజ్ కుమార్, దాసరి రాజ్ కుమార్, బేలోడు సంజీవ, సత్తి లోకేష్, చంద్ర మూర్తి, బంజోబా లక్ష్మన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వేణు కార్తికేయ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన సురక్షిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులకు సంబంధించిన అన్ని పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను సరఫరా చేశారు. గర్భం దాల్చినప్పటి నుండి కాన్పు అయ్యేంతవరకు ప్రతి గర్భవతి అన్ని పరీక్షలు సకాలంలో చేయించుకోవాలన్నారు. రక్తహీనత రాకుండా ఐరన్ టాబ్లెట్స్ బిడ్డ ఆరోగ్యంగా పెరగడం కోసం కాల్షియం టాబ్లెట్స్ తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీ స్త్రీ పోషకాహారం సమృద్ధిగా తీసుకోవాలని సూచించారు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు పోషక విలువలు కలిగినటువంటి ఆహారాన్ని తీసుకోవాలని ముఖ్యంగా వారానికి నాలుగైదు రోజులు ఆకుకూరలు కూరగాయలు తీసుకోవడం ద్వారా కావలసినటువంటి ఖనిజ లవణాలు విటమిన్లు లభ్యమై తల్లి బిడ్డ క్షేమంగా ఉండే అవకాశం ఉందని మరీ ముఖ్యంగా గర్భవతి సమయంలో రక్తహీనత ఏర్పడకుండా రక్తం అభివృద్ధి చెందడానికి కావలసినటువంటి ఆహార పదార్థాలను అంగన్వాడీ కేంద్రాలలో లభించే చిక్కిలు కానివ్వండి ప్రతిరోజు ఉడికించిన కోడిగుడ్లు మాత్రమే తినాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లభించే ఉచిత సేవలను సంపూర్ణంగా గర్భవతులందరూ ఉపయోగించుకోవాలన్నారు. కాన్పుకు హాస్పిటల్ కి వెళ్లడానికి 108 వాహనాన్ని కాన్పు అయిన తరువాత హాస్పిటల్ నుండి ఇంటికి తిరిగి రావడానికి 102వాహనాన్ని అలాగే గ్రామాలలో సంచరించే 104 వాహనాన్ని తప్పనిసరిగా అందరూ ఉపయోగించుకోవాలన్నారు. గర్భవతులు తప్పనిసరిగా కాన్పు ఎక్కడ కావాలో ముందుగా ప్లాన్ చేసుకోవాలని ప్రతి గర్భవతి తప్పనిసరిగా గవర్నమెంట్ హాస్పిటల్ లో కాన్పు కావాలని తద్వారా మాతా శిశు మరణాలను అరికట్టవచ్చునని తెలియజేశారు. ప్రతి గర్భవతి సాధారణ కాన్పు కావడానికి కావలసిన జాగ్రత్తలను వివరించారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు.





# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరణ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి మరియురూరల్ పోలీస్ స్టేషన్లో రూరల్ సిఐ ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎస్సై సురేశ్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి ల ఆధ్వర్యంలో శనివారం వారి వారి కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య నిరంతరం ప్రజల ప్రక్షాన నిలుస్తూ అక్షరమనే ఆయుధం తో అవినీతి పై ఉక్కు పాదం మోపుతూ ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ప్రజల ప్రక్షాళన నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి గుంతకల్లు పట్టణ అధ్యక్షులు బోయ వెంకటేశులు, విశ్వహిందూ పరిషత్ పట్టణ సేవా ప్రముఖ బండి మురళి, శ్రీ సరస్వతి విద్యా మందిరం ఉన్నత పాఠశాల రిటైర్డ్ హెడ్మాస్టర్ నారాయణ రెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి మహేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రూరల్ కార్యదర్శి రాము రాయల్, రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, ప్రజలనాటి మండల జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, ప్రసాదు, జన సేవాదళ్ రాష్ట్ర ఇన్స్పెక్టర్ మురళి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ నాయక్, వినోద్, ఏఐవైఎఫ్ నాయకులు నందు, సిపిఐ నాయకులు దౌలా, నూర్ మహమ్మద్, ఆటో శివ తదితరులు పాల్గొనడం జరిగింది.





## వైసిపి ఇన్చార్జి మెట్టు గోవింద రెడ్డిని కలిసిన... మండల కన్వీనర్ వన్నూర్ స్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హిరేహాల్ మండలం నుండి రాయదుర్గం వైసీపీ నూతన ఇన్చార్జ్ మెట్టు గోవిందరెడ్డి ను కలవడానికి భారీ వాహనాలతో మండలం నుండి పలు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో మండల కన్వీనర్ వన్నూరు స్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజు నాయక్, ఓబులాపురం సర్పంచ్ మల్లికార్జున, జాజురుకలు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పులకుర్తి చంద్ర, రాళ్ల తిమ్మారెడ్డి వీరి ఆధ్వర్యంలో పలు గ్రామాల నుండి భారీ వాహనాలు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా మెట్టు గోవింద్ రెడ్డి నివాసానికి చేరుకొని గజమాలతో మండల నాయకుల ఆధ్వర్యంలో ప్రజలు కార్యకర్తలు రాయదుర్గం ఇంచార్జ్ గోవింద్ రెడ్డి ను, గౌని ఉపేందర్ రెడ్డి ను సత్కరించి నిబంధనలకు కట్టుబడి ఉన్నామని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కళ్లెం సురేష్, సర్పంచ్ నాగరాజు, వైసిపి నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మన గ్రోమోర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కన్నంపల్లి గ్రామంలో శనివారం మన గ్రోమోర్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ఏఎంఎం తిరుపతిరావు, మేనేజర్ కుల్లాయప్ప ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి అక్షరం... ప్రజా సమస్యల సాధనకై సూర్య పోరాటం..

### నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి, ఆలూరు రమణారెడ్డి

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** గార్లదిన్నె మండలం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి, బుక్కరాయసముద్రం మండలం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఆలూరు రమణారెడ్డి, నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం సూర్య దినపత్రిక యాజమాన్యం నూతన సంవత్సర క్యాలెండర్ను ముద్రించి ప్రజలకు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఇలాగే దినదిన అభివృద్ధి చెందాలని వారు అకాంక్షించారు.



## తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

### రోడ్డుకు అడ్డంగా పడుకొని మహిళలు నిరసన

### సాయిబాబా,శ్రీరాంరెడ్డి బంద్‌తో తారాస్థాయికి చేరిన సమస్య

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో తాగునీటి సమస్య తీవ్రస్థాయికి చేరుకోవడంతో మహిళలు ఖాళీబిందెలతో రోడ్డు ఎక్కి ఆందోళన చేయటం, ఏకంగా రోడ్డుకు అడ్డంగా పలువురు మహిళలు పడుకొని నిరసన తెలిపారు. మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. ముఖ్యంగా అటు సత్యసాయిబాబా, ఇటు శ్రీరాంరెడ్డి తాగునీటి పథకం ఉద్యోగులు ఆందోళనబాట పట్టడంతో కేవలం పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటి పంపుల ద్వారా మాత్రమే వచ్చే తాగునీరు కుందుర్పిలో నీటి సరఫరా జరుగుతుంది. దింతో నీటిసమస్య జఠిలంగా మారింది. కుందుర్పి బోయకాలనీ వాసులు స్థానిక బ్యాంక్ సర్కిల్లో రోడ్డుకిఅడ్డంగా కూర్చొని రాస్తారోకో చేయటంతో స్థానిక ఎంపీటీసీ గంగమ్మ భర్త హనుమంతరాయుడులు అక్కడికి చేరుకొని సర్దిచెప్పారు. బెంగళూరు హాస్పిటల్ నుండి చరవాణి ద్వారా మాట్లాడినా సర్పంచ్ తాగునీటి సమస్య ఉన్నమాట వాస్తవమేనని వాటి పరిష్కారం కోసం సమస్య ఉన్న ప్రాంతాల్లోకి నీటి ట్యాంకర్లను పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో తాగునీటి ట్యాంకర్లను బోయకాలనీకి పంపించారు.

## కొండాపురంలో 'భవిష్యత్తుకు గ్యారంటీ'

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల గురించి నియోజకవర్గ ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా శనివారం టీడీపీ అనంతపూర్ పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పామిడి మండలంలోని కొండాపురం లోని వార్డు నెంబర్ 1 గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం గురించి, ప్రజలలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, మునీంద్ర, గోవర్ధన, భాస్కర్, లక్ష్మయ్య. అల్లిపిరా, దేవరపల్లి సర్పంచ్ ప్రతాప్, తిరుపాలు, చాగంటి గోవిందరాజులు, రామయ్య, నారాయణ, కదిరప్ప, మనోహర్, ఉమా నాయక్, రాధా, జానకి, అరుణ, మాధవి, కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



# బ్లఫ్ మాస్టర్!!

మొదటి పేజీ తరువాయి

### అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు...

అప్పట్లో ఆయన ఓ సాదాసీదా వ్యక్తి అని తెలిసింది. పది సంవత్సరాల కిందట కాలికి చెప్పులు కూడా లేకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలో కాలు పెట్టాడని అక్రమంగా డబ్బు సంపాదనే ఊపిరిగా పేకాటతో ప్రస్థానం మొదలుపెట్టి కేవలం 10 సంవత్సరాల వ్యవధిలో రూ,కోట్లకు అధిపతి అయ్యాడని, లెక్కలేనంత బంగారం, అక్రమాస్తులతో ఒక ఎమ్మెల్యే, ఒక మంత్రి తరహాలో ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని బహిరంగంగానే కాన్వాయ్‌లో వెళ్తూ ముఖ్య నేతలంతా నా వద్దే ఉన్నారనే ఆలోచన చేస్తూ సత్యసాయి జిల్లాలోని ఆ....మండల కేంద్రాన్ని ఈ అడ్డ పనులకు అడ్డాగా మార్చుకుని రైస్ పుల్లింగ్ లో డిక్ డాన్‌గా అక్కడి పలువురు ముఖ్య నేతలను శాసించే స్థాయికి చేరుకున్నాడని తెలిసింది.

### అమాయకులే టార్గెట్‌గా మోసాలు ఇలా..

నా దగ్గర రైస్ పుల్లింగ్ కలశాలు ఉన్నాయని నమ్మబలికి కర్ణాటక తమిళనాడు మహారాష్ట్ర, వివిధ రాష్ట్రాల అధికారులు ప్రజలను నమ్మబలికి మేము చెప్పిన చోటికి మీరు రావాలని చెప్తారు. వారు వచ్చిన తర్వాత కొంతమంది రైస్ పుల్లింగ్ నకిలీ ముఠా సభ్యులు మారు వేషాల్లో విజిల్ వేసుకుంటూ అక్కడికి వస్తారు ఎవరో సమాచారం ఇచ్చారు.. వెంటనే ఇక్కడి నుండి పారిపోండి అంటూ ఆ ముఠా డబ్బు తీసుకొని ఉడాయిస్తారనీ సమాచారం.

ఈ కలశంకు అతిథి శక్తులు ఉన్నాయని గుప్తనిధులు సొంతం



చేసుకోవచ్చని మోసాలకు పాల్పడుతుంటాడనీ, ఈ మోసాల గురించి అధికారులు ఎప్పటికప్పుడు చెబుతున్న రైస్ పుల్లింగ్ మోసాలు ఆగడం లేదనీ తెలిసింది. ఇతగాడు ఏకంగా కొన్ని నకిలీ పంచలోహాల పాత్రలు తయారుచేసి వాటికి అయస్కాంతం రుద్దడం ద్వారా బియ్యం నూ ఆకర్షించి ప్రజలను మోసం చేస్తుంటారనీ తెలిసింది. తమ వద్ద ఉన్న కలశం యొక్క అతీత శక్తులతో రూ,కోట్లు సంపాదించవచ్చునని నమ్మబలుకుతూ మోసాలు చేస్తూ అమాయకుల జీవితాలతో ఆడుకుంటున్నాడని తెలిసింది. ఆ వస్తువులు మీ దగ్గర ఉంటే మీకు తిరుగులేదని మాయమాటలతో మోసాలకు పాల్పడుతున్నారని తెలిసింది. అడ్డపు పనులకు సైన్యంగా ఓ ముఠా సత్యసాయి జిల్లా లోని ఆ...మండల కేంద్రంలో బహిరంగంగానే ఈ రైస్ పుల్లింగ్ వ్యవహారం నడుస్తుందని తెలిసింది. ఓ మూడు రాష్ట్రాలకు చెందిన బాగా ఆర్థికంగా ఉన్న వ్యక్తులను మాటలతో మైమరిపించి అక్కడికి పిలిపించి పిలిపించుకొని బురిడీ కొట్టించి మోసం చేస్తున్నాడని, ఎవరికైనా అనుమానం వచ్చినట్లు తెలిసిన ఏకకాలంలో తన వద్ద ఉన్న ఆ ముఠాతో దాడులు కూడా చేయించడంలో ఇతనికి వెన్నతో పెట్టిన విద్య అని తెలిసింది.

## ఈ నెల 19న విజయవాడ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

- జాతి గర్వించేలా విగ్రహం ఏర్పాటు చేసాం
- సామాజిక న్యాయానికి సీఎం జగన్ పెద్దపీట
- 19న సీఎం జగన్ చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ
- నియోజకవర్గం నుంచి వైస్సార్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళాలి
- ఉరవకొండ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి
- ఎస్సి నేతలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఈ నెల 19న విజయవాడ నడిబొడ్డున దేశంలోనే అత్యంత ఎత్తయిన రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరుగుతుందని వైఎస్సార్సీపీ ఉరవకొండ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి చెప్పారు. శనివారం ఉరవకొండ వైస్సార్సీపీ కార్యాలయంలో విగ్రహావిష్కరణకు సంబంధించిన పోస్టర్లను వైస్సార్సీపీ నియోజకవర్గ ఎస్సి విభాగం నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల వైస్సార్సీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు మీనుగా ఎర్రిస్వామి, మల్లప్ప, ఉమా శంకర్, జగదీశ్, సంగప్ప, వీరాంజినేయులు, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏసీ ఎర్రిస్వామి, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి సుంకన్న, కూడేరు వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, తదితరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. భారతదేశానికి దిక్సూచి, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని విజయవాడలోని స్వరాజ్య మైదానంలో ఈ నెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్



రెడ్డి ఆవిష్కరించనున్నారని, ఈ కార్యక్రమానికి కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. విజయవాడ నడిబొడ్డున అతి ముఖ్యమైన స్థలం స్వరాజ్య మైదానంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించి రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందుకు అంబేద్కర్ అభిమానులు, ప్రజలందరి తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. 404 కోట్ల రూపాయలతో రూపుదిద్దుకున్న అంబేద్కర్ స్మృతి వనంలోని విశిష్టతలను ఆయన వివరిస్తూ విగ్రహం మాత్రం 125 అడుగులు ఎత్తు కలిగి ఉంటుందని, మరో 80 అడుగులు గల విగ్రహం కింది భాగంలో మూడు వేల మంది కూర్చోగలిగే మల్టీ కన్వెన్షన్ హాల్, 2 వేల మంది ఆసీనులు కాగల ఓపెన్ థియేటర్, బుద్దిస్ట్ మెడిటేషన్ హాల్, ఫౌంటెన్లు, పార్కు వంటి అన్ని రకాల సదుపాయాలతో దాదాపు 210 అడుగుల ఎత్తులో దేశంలో కనీ వినీ ఎరుగని రీతిలో అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. జాతి గర్వించేలా అంబేద్కర్ విగ్రహాన్ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప పండుగగా నిర్వహించనుందని వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల వారికి మాత్రమే సంబంధించిన వ్యక్తి కాదని, దేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ విగ్రహావిష్కరణకు ఉరవకొండ నియోజకవర్గం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు.

## సొంత నిధులతో రహదారి నిర్మాణ పనులు ప్రారంభించిన మెట్టు గోవిందరెడ్డి

**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వర్యులు మెట్టు గోవింద రెడ్డి ఆదేశాల మేరకు కనేకల్ మండలం గంగలాపురం గ్రామం మరియు రచ్చుమర్రి గ్రామలకు రాకపోకలకు రహదారిని మెట్టు గోవిందరెడ్డి సొంత నిధులతో పనులు ప్రారంభించారు. కణేకల్ మండలం అయ్యప్ప స్వామి గుడికి వచ్చిన సందర్భంగా మెట్టు గోవిందరెడ్డిని ఆ గ్రామాల ప్రజలు అడిగిన వెంటనే రాకపోకలకు రహదారిని త్వరలో ఏర్పాటు చేస్తామని మెట్టు గోవిందరెడ్డి మాట ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు. రాయదుర్గం నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డికి గంగలాపురం గ్రామం ప్రజలు మరియు రచ్చుమర్రి గ్రామాల ప్రజలు ప్రత్యేక్య ధన్యవాదములు తెలియచేశారు.





## నేటి దినపత్రిక సూర్య దినదినాభివృద్ధి చెందాలి

**– సూర్య యాజమాన్యానికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపిన హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య..**

రామగిరి మేజర్ న్యూస్: వాస్తవా లకు ప్రతిరూపమే నేటి దినపత్రిక సూర్య అని హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమధ్య రంగయ్య పేర్కొన్నారు. శనివారం శ్రీహరిపురం లోని ఆయ న నివాసంలో సూర్య దినపత్రిక 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం సూర్య దినపత్రికను ఉద్దేశించి హిందూ పురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వెలికి తీస్తున్న సూర్య దినపత్రికను అభినందించాల్సిన అవసరం ఉంద న్నారు. సూర్యా దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్టు ఆయన పేర్కొ న్నారు. వాస్తవాలను ప్రజల దగ్గరకు అందజేస్తున్న సూర్య యాజమాన్యం బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీనారాయణ, పాత్రికేయులకు మనస్పూర్తిగా శుభాకాంక్షలు తెలియజే స్తున్నట్లు ఆయన తెలిపారు. నేటి దినపత్రిక సూర్య మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లప్ప, వారాధయ్య, తిరుపాల్, బాలాజీ, రవి నాయక్ టిడిపి నాయకులు పాల్గొన్నారు

## పేద ప్రజలకు సంక్రాంతి కానుక ఇవ్వలేని అసమర్ధ వైసిపి ప్రభుత్వం



అనంతపురం రూరల్, మేజర్ న్యూస్: పెరిగిన ధరలతో కనీసం నిత్యవసర సరుకులు కొనలేక, సామాన్యుడు సైతం సంక్రాంతి పండుగ పూట కూడా పప్పన్నం తోనే కాలం గడపాల్సిన పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పాలన పై టి డి పి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధికారంలో ఉండి ఉంటే సంక్రాంతి కానుక క్రింద పండుగ సరుకులు ఇచ్చేవాడని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు తెదేపా అధినేత చంద్రబాబు నాయకత్వానికి పట్టం కట్టాల్సిన అవసరముందని, రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీతమ్మ కు అధిపత్యం అప్పగించాల్సిన మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు పేర్కొన్నారు. మాజీ కన్వీనర్ అనుమప్ప చౌదరి నియోజవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రమేష్ మహిళా అధ్యక్షురాలు నియోజవర్గం లక్ష్మీ దేవమ్మ జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు వెంకటేశులు ఆత్మకూరు గ్రామం అధ్యక్షుడు బొమ్మయ్య ఆత్మకూరు తెలుగు అధ్యక్షుడు అంకే ఆనందు ఆత్మకూరు మండలం ఉపాధ్యక్షురాలు చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా మన ఊరు మన ఆట ముగ్గుల పోటీలు

**– విజేతలకు బహుమతులు అందజేసిన జనసేన రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెంద్యాల శ్రీలత**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జనసేన పార్టీ అధ్యక్షు లు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు శనివారం ఆ పార్టీ మహి ళా కార్యాలయం అనంతపురంలో మన ఊరు–మనఆట కార్యక్రమంలో భాగంగా మహిళా మణులకు ముగ్గుల పోటీల కార్యక్ర మాన్ని రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డి నేటర్ పెంద్యాల శ్రీలత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు మహిళలను ఉత్తేజపరిచి కుల మతాలకు అతీతంగా ఇక్కడ ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని గెలుపొందిన ప్రతి మహిళకు బహుమతులు అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. సుమలత,కళ్యాణి, శైలజ, లక్ష్మి, సరోజమ్మ, శ్రావణి, అనురాధ, అషీద్, సానియా, సురేఖ, సుకన్య పాల్గొన్నారు.

## సంక్రాంతి క్రీడాపోటీలు..

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎం.అగ్రహారం పంచాయతీలో వైకాపా యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వ హించారు. అర్గనైజర్ సానే హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాం తి పండుగ సంద ర్భంగా ప్రతి ఏటా క్రీడా పోటీలు నిర్వహిం చి,.బహుమతులు అందజేయడం జరుగు తుందన్నారు. పండుగ వాతావరణంలో స్నేహ పూరితంగా మూడు రోజుల పాటు పోటీలు జరుగుతాయని మండ ల వ్యాప్తంగా క్రీడాకా రులు పాల్గొంటు న్నారని తెలిపారు. మండల ప్రజానికానికి బోగి, మకర సంక్రాంతి, కనుమ. శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి, గిరిరెడ్డి, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొ న్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో శనివారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనగానే ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేకమైనటువంటి పండుగని ఈ పండుగకు సమయంలో రైతులకు అనేక పంటలు చేతికొస్తాయని కావున రైతులు అందరూ కూడా ఈ యొక్క పండుగను ఎంతో సంతోషంగా చేసుకుంటారనీ తెలిపారు.ముగ్గులు మన సంప్ర దాయమని, కానీ రోజు రోజుకి ముగ్గులు వేయడం మర్చిపోతున్న సమయంలో ఇలాంటి కార్యక్రమాలు పెట్టి సంస్కృతి సాంప్రదాయాలని వెలిగితీసి ప్రజలకు అలవాటు చేయడం ఎంతో ఆనందకరమని వారు తెలిపారు.ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో 100 మంది పైగా పాల్గొన్నారు, న్యాయ నిర్ణేతలుగా మీ తెలుగమ్మాయి యూట్యూబ్ ఛానల్ మహిత, సర్కిల్ ఇన్స్పెక్టర్ అన్నపూర్ణ, సెక్షావలి పాల్గొని విజేతలను ప్రకటించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు కనంపల్లి చిరంజీవి రెడ్డి పాల్గొని బహుమ తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇన్చార్జి శ్రీనాథ్ రెడ్డి, రమేష్ రెడ్డి , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవి రెడ్డి లక్ష్మీదేవి, అసెంబ్లీ కో కన్వీనర్ అంజిబాబు, వీరాంజనేయులు కుళ్లాయప్ప, ఆశావాది రవికుమార్, సురేష్ ,మేఘనాథ్ గణేష్ ,సాగర్, మల్లేశ్వరి నాగరాజు, ఈశ్వర్ , కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బంగారు గొలుసు దొంగల ముఠా అరెస్ట్

**– 43.9 గ్రాముల బంగారు స్వాధీనం**

**– ద్విచక్ర వాహనం తో పాటు నాలుగు సెల్ ఫోన్లు రికవరీ**



పుట్టపర్తి మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణం తో పాటు పరిసర ప్రాంతాలలో వరుస బంగారు గొలుసు చోరీలకు పాల్పడిన ముఠాను పుట్టపర్తి అర్బన్ పోలీసులు అరెస్టు చేశారు. పుట్టపర్తి డిఎస్పీ వాసుదేవన్ తెలిపిన వివరాల మేరకు నల్లమాడ మండలం చౌటుకుంటపల్లికి చెందిన మల్లెల వినోద్ కుమార్, బడవాండ్లపల్లికి చెందిన కుంచపు చంద్రమోహన్, కుటాలపల్లికి చెందిన మూడే కులం రవీంద్ర నాయక్, కుటాలపల్లికి చెందిన దుద్దుకుంట కిరణ్ కుమార్ రెడ్డి అనే నలుగురు యువకులు ముఠాగా ఏర్పడి పుట్టపర్తి పట్టణంతోపాటు పరిసర ప్రాంతాలలో వరుస చోరీలకు పాల్పడ్డారన్నారు. జూలై 23వ తేదీ నుంచి ఈనెల 9వ తేదీ వరకు పలు ప్రాంతాలలోని మహిళల నుంచి తాళిబొట్టు చైన్లు బలవంతంగా గుంజుకుని వెళ్లారని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు జరిపి నలుగురు ముద్దాయిల నుంచి 43.900 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నామన్నారు. ముద్దాయిలు వరుస బంగారు గొలుసులను చోరీ చేసి కదిరిలోని కీర్తి పెన్సివ్ కంపెనీ తో పాటు కదిరిలోని కోసమట్టం ఫైనాన్స్ కంపెనీ, పుట్టపర్తి లోని కోసమట్టం ఫైనాన్స్ కంపెనీలో బంగారు తాకట్టు పెట్టారన్నారు. నలుగురు నిందితులనుంచి బంగారంతో పాటు నాలుగు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. గత ఏడాది జులై నుంచి జరిగిన వరుస చోరీలపై అర్బన్ సీఐ కొండారెడ్డి, ఎస్సై వీరేష్, వెంకటరమణ లతో కూడిన సిబ్బంది వివిధ కోణాలలో దర్యాప్తు చేసి, చోరీలకు పాల్పడిన వారిని అరెస్టు చేశారన్నారు. చోరీలకు పాల్పడిన నిందితులు తరచూ ద్విచక్ర వాహనాలు మారుస్తూ తప్పించకు తిరిగారని, నల్లమాడ మండలానికి చెందిన నలుగురు యువకులు బృందంగా ఏర్పడి చోరీలకు పాల్పడ్డారన్నారు. చోరీలకు పాల్పడిన వారిని ఫైనాన్స్ వద్దకు తీసుకెళ్లి అక్కడ తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించడం జరిగిందన్నారు. మొదటిసారిగా చోరీకి గురైన బంగారం ఫైనాన్స్ నందు వేలం వేయడం జరిగిందని, ఆ బంగారాన్ని సైతం విడిపించడానికి ప్రయత్నిస్తామన్నారు. పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్నవారు, ఉదయం సాయంత్రం వేళల్లో వాకింగ్ కు వెళ్లేవారు బంగారు నగలను ధరించి వెళ్ళరాదని డిఎస్పీ వాసుదేవన్ సూచించారు. విలువైన వస్తువుల ఇంటిలో పెట్టి పండుగ వేల ఊర్లకు వెళ్ళరాదని ఆయన సూచించారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న ముగ్గురు యువకులు అరెస్టు

**– రెండు లక్షల నగదు మోటార్ సైకిల్ స్వాధీనం**

**– పట్టణ సీఐ నారాయణరెడ్డి..**



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలో గతంలో ఓ హత్య కేసు, గంజాయి కేసులలో ముద్దాయి లుగా ఉండి రౌడీషీ టర్లుగా నమోదైన కూడా వారి ప్రవర్తనలో మార్పు లేదని, నిరం తరం గొడవలు చేస్తూ, పరారీలో ఉంటూ గత కొంతకాలంగా కర్ణాటక మద్యం అక్కడ తక్కు వ రేటు కొనుగోలు చేసి కదిరి లో విక్రయిస్తుం డగా, శనివారం పట్ట ణంలోని మదనపల్లి రోడ్డు లో భారత్ పెట్రో ల్ బంకు వద్ద తనిఖీలు చేస్తుం డగా ముగ్గురు యువ కులను అరెస్టు చేసిన ట్లు పట్టణ సిఐ నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో సిఐ నారా యణరెడ్డి వివరాలు వెల్లడించారు. కదిరి పట్టణానికి చెందిన షేక్ఖాజా , షేక్ వలీ బాషా, పటాన్ ముజాహిద్దీన్ లు ద్విచక్ర వాహనంలో అక్రమంగా కర్ణాటక మద్యం తీసుకువస్తూ పోలీసులు చూసి పారిపోవడం జరిగిందని, వారిని వెంబడించి పట్టుకోవడం జరిగిందన్నారు. వారిని సోదాలు చేయగా 288 కర్ణాటక 90 ఎంఎల్ టె ట్రా ప్యాకెట్లు, మద్యం కొనుగోల కోసం ఉంచుకున్న 2,01,000 నగదు, మూడు కత్తులను స్వాధీనం చేసుకోవడం జరిగింది అన్నారు. అంతేకా కుండా నిందితులను వద్దనున్న మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకు న్నట్లు సిఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టు హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధిం చినట్లు తెలిపారు. సమావేశంలో పట్టణ ఎస్సై బాబ్జాన్ పాల్గొన్నారు. అనం తరం సీఎం మాట్లాడుతూ కదిరి టౌన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి నాటు సారా కర్ణాటక మద్యం విక్రయిస్తు న్నట్లు తెలిస్తే ప్రజల తమ సెల్ నెంబర్ 9440796851(కదిరి పట్టణ సీఐ), 9347628896 (పట్టణ ఎస్ఐ) సమాచారం ఇవ్వాలని సిఐ కోరారు. సమాచారం ఇచ్చి న వారి వివరా లను గోప్యంగా ఉంచు తామని సీఐ పేర్కొ న్నారు.

## నేడు శోభన్ బాబు సినీ సంగీత స్వర నీరాజనం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని స్థానిక టవర్ క్లాక్ వద్ద ఉన్న కృష్ణ కళామందిర్లో నేడు శోభన్ బాబు సేవా సమితి, అనంత ఉపాధ్యాయ కళా సమితి సంయుక్తంగా శోభన్బాబు అలనాటి సినీ సంగీత స్వర నిరాజనం, సుమధుర గీతాలు ఆలాపన సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సినీ సంగీత ప్రియులు విచ్చేసి ఆలకించాలని కోరారు.

# సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రనెడ్డి పాలనలో రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో ఆగ్రగామిగా నిలిచిందని, రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ మంత్రి పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఉషశ్రీ భర్త అయిన చరణ్‌రెడ్డి తెలిపారు. ఆయన మండల పరిధిలోని మలసముద్రం, జక్కసముద్రం, ఉలచెట్లపల్లి, బూదివాండ్లపల్లిలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తు ఈ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ఆర్థిక చేయుత చైతన్యమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తు భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ఎటువంటి అవినీతికి చోటు లేకుండా అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అని దీనిని గుర్తించి ప్రజలు త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఉషశ్రీని గెలిపించి, ఈ రాష్ట్రానికి మరో మారు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీల, జడ్పిటిసి జయరాంనాయక్, మండల కన్వీనర్ లక్ష్మినరసు, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, గంపలవెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ పయ్యాల శివారెడ్డి, సింగల్ విండో ప్రసిడెంట్లు బైపురెడ్డి, రాజేంద్రప్రసాద్, శంకర్‌రెడ్డి, సర్పంచులు రామాంజినేయులు, గంగప్ప, వాసునాయక్, అశ్వర్థరెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ ఫకృద్దీన్, సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, మార్కెట్ యార్డు ఉపాధ్యాక్షులు నూరుల్లా, వైస్ ఎంపిపిలు రాజభూషణ్ రెడ్డి, సత్యనారాయణ, గంగంపల్లి నాగభూషన్‌రెడ్డి, రంగారెడ్డి, వీరనారాయణరెడ్డితో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# పాలాభిషేకం వేడుకలు

**-శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయ అభివృద్ధి సంఘం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తొగట వీధిలో గల శ్శాంత కళ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయములో ఈనెల 15వ తేదీ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పాలాభిషేకం వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బివి రమణ, బండి నాగరాజు, సిరివెళ్ల రాధాకృష్ణ, మామిళ్ల అశ్వత్త నారాయణ కోశాధికారి దాసరి వెంకటేశు లు (చిట్టి) తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భక్తాదులు తెచ్చిన పాలతో స్వయంగా అమ్మవారికి పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ప్రతినెల ఉచిత వైద్య శిబిరంలో ఉచిత వైద్య చికిత్సలతో పాటు నెలకు సరిపడా మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల అనాధలకు, ఒంటరి మహిళలకు, వృద్ధులకు 200 రూపాయలు చొప్పున 150 మందికి దాతల సహాయ సహకారములతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలు అందరికీ కూడా వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు అందించాలి

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు తప్పక అందించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, భార్య ఛాయాదేవి తెలిపారు. ఈ సందర్భంగా దంపతుల, జనసేన పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న జనసేన పార్టీ కార్యాలయ ఆవరణంలో మహిళలకు ముగ్గుల పోటీలను వారు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో జడ్జీలుగా హరిత, ప్రసన్న, లతా దేవి, దుర్గ, వీర నారాయణమ్మలు నిర్వహించారు. వందలాది మంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొన్నరు. ముగ్గుల పోటీలు పూర్తి కావడంతో గంగిరెద్దులతో ఆటలు ఆడించారు. ప్రతిభ ఘనపరిచిన ముగ్గుల పోటీల్లో ప్రథమ విజేతగా ప్రసన్నలక్ష్మి రూ.5,016, ప్రత్యేక బహుమతి విజేతగా పద్మావతి రూ.5,016, ద్వితీయ బహుమతి విజేతలు సౌజన్య, సాయి సుష్మ, శ్రీదేవి, మణిమాల లకు ఒక్కొక్కరికి రూ.2,016, తృతీయ బహుమతి విజేతలుగా నాగజ్యోతి చంద్రకళ జయశ్రీ భాగ్యలక్ష్మి నారాయణమ్మ రేణుక ప్రియాంక ఉమామహేశ్వరి భవాని మానస లకు ఒక్కొక్కరికి రూ.1,016 లు చొప్పున నగదు బహుమతులను దంపతులు చేతుల మీదుగా అందజేశారు. అంతేకాకుండా పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు క్యారీ బాక్స్, జాకెట్ పీసు, పసుపు కుంకుమలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు తెలుగు మహిళలు మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్తా శ్రీనివాసులు రూరల్ కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి బత్తలపల్లి మండల కన్వీనర్ పురం శెట్టి రవి, ముదిగుబ్బ మండల కన్వీనర్ గుర్రం జై చంద్ర, నాయకులు కోటిరెడ్డి, రాజారెడ్డి, అడ్డగిరి శ్యామ్ కుమార్, గొట్లురూ జీవి, కోటికి రామాంజి, ప్యాదిండి వెంకటేష్, జయ రామిరెడ్డి, కడపల సుధాకర్ రెడ్డి, రాజేష్, ధారా, గంగాధర్, చిలకం సుధాకర్ రెడ్డి, భాషా తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకు ఉపాధి కల్పించండి

**- యాక్షన్ టీం లీడర్ దిలీప్ రెడ్డి**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పాలసముద్రం వద్ద నాసేన్, బెల్ కంపెనీల కోసం రైతులు స్వచ్ఛందంగ తమ భూములు ఇచ్చారని, వారి కుటుంబాలకూ, స్థానిక యువతకు ఉపాధి చూపాలని పెనుకొండ నియోజకవర్గ యాక్షన్ టీం లీడర్ దిలీప్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా పాలసముద్రంలోని తన నివాసం వద్ద శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. అనంతరం దిలిప్ రెడ్డి మాట్లాడూతు దేశానికి అన్నం పెట్టే అన్నదాత రైతు, అలాంటి రైతు తను నమ్ముకున్న భూదేవిని యువత భవిత కోసం స్వచ్ఛంగ ప్రభుత్వానికి ఇచ్చారని, అలాంటి రైతులకు, వారి కుటుంబాలకు న్యాయం చేయాలని, ఈ నెల 16 న దేశ ప్రధాని నాసేన్ ప్రారంభించడానికి వస్తున్న సందర్భంగా ఆయనతో మాకు మాట్లాడే అవకాశం అధికారులు కల్పించాలని, ఇక్కడి పరిస్థితులు పియం మోడికి మేమే వివరిస్తామని, స్థానికంగ ఉన్న బెల్, నాసిన్, కియా పరిశ్రమలలో స్థానిక యువతకు సింహ భాగం ఉపాధి కల్పించాలని మీడియా ముందు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ టీం సభ్యులు కళ్యాణ్, ఆదిమూర్తి, నాగభూష, సోమందేపల్లి వైసిపి నాయకులు నరసింహమూర్తి, వెంకటనారాయణరెడ్డి, జగదీష్, ఎల్లారెడ్డి, లాలేపల్లి రవి, బాబు తదితరులు పాల్గోన్నారు.




# ప్రతి ఉద్యోగికి నిబద్ధత ఎంతో అవసరం

**- ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ.**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఉద్యోగికి నిబద్ధత ఎంతో అవసరమని ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభను నిర్వహించారు. ఈ సభలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు నగదు బహుమతిని డిపో మేనేజర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఆర్టీసీ డిపో వెనుక ఉద్యోగుల యొక్క శ్రమ, తపన, పట్టుదల ఉంటేనే ఆర్టీసీ డిపోలు ఆదాయముకు నోచుకుంటాయని తెలిపారు. ప్రయాణికులే మన దేవుళ్ళు అన్న స్ఫూర్తితో ప్రయాణికుడికి సేవా భావంతో కూడిన సర్వీసును అందించాలని తెలిపారు. అప్పుడే ప్రయాణికుడు ఆర్టీసీ సంస్థ పట్ల గౌరవ మర్యాదలతో మలుచుకుంటారని తెలిపారు. ఈ పీకే తేవడంలో ఐదు మంది కండక్టర్లు, అదేవిధంగా కేఎంపిఎల్ తెచ్చి, డీజల్ ను ఆదా చేసి,సంస్థకు ఆదాయాన్ని తెచ్చిన ముగ్గురు డ్రైవర్లు ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నగదు బహుమతి పొందిన వారిలో డ్రైవర్లు బి. ఆంజనేయులు, ఎం. నారాయణ, వి. ఆంజనేయులు కాగా, కండక్టర్లలో పి. రామ్మోహన్, కె. మధుసూదన్, డివి. ప్రసాద్, సివిఆర్ రెడ్డి, ఎస్. ఎస్. శ్రీనివాసులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ వెంకటేశులు, ఏఈ సికిందర్, టిఐ-3 శ్రీరాములు, ఏడీసీలు- ఎం సి జి రావు, మల్లికార్జున, యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పరిసే సుధాకర్‌కు సన్మానం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణం టిడిపి పట్టణ అధ్యక్షునిగా నియమితులైన పరిసే సుధాకర్‌కు రాష్ట్ర తొగట వీర క్షత్రియ సంగం ఉపాధ్యక్షులు బోనాల మారుతి గోవింద ప్రసాద్ మరియు రాష్ట్ర యువజన సంఘం సంయుక్త కార్యదర్శి టేకూరి శేషాద్రి, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు చట్టా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కుల బాంధవుల సమక్షంలో శనివారం సాయంత్రం సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పరిసే సుధాకర్ మాట్లాడుతూ తనకు లభించిన ఈ సదవకాశాన్ని వినియోగించుకుంటూ పట్టణ ప్రజల మన్ననలు పొందుతానని తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : పరిటాల సునీత



**రామగిరి మేజర్ న్యూస్:** మాజీ మంత్రి పరిటాల సునీత రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ భోగి ,సంక్రాంతి, కనుమను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని, ఇంటింటా కొత్త కాంతులు వెల్లివిరియాలని , సూర్యుని కొత్త ప్రయాణం నూతన మార్పునకు నాంది పలకాలని ఆమె ఆకాంక్షించారు.

## ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

**- మంత్రి ఉషశ్రీ చరణ్**



**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పెనుగొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉష శ్రీ చరణ్ పేర్కొన్నారు. శనివారం రొద్దం మండలంలోని పలు గ్రామాలలో మంత్రి పర్యటించారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలు ఘనంగా స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. మహిళలు హారతులు పట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మరోసారి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గోని మేకల పల్లి రెడ్డిపల్లి గ్రామాలలో అశేష జనవాహిని తరలి రావడంతో వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి కుమారుడు వినయ్ రెడ్డి కి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ హక్కులప్ప, సి నారాయణ రెడ్డి, బి నారాయణ రెడ్డి, ఎంపీపీ చంద్రశేఖర్, కలిపి శ్రీనివాసులు, జెట్టి మారుతీ రెడ్డి, జెట్టి అంజిరెడ్డి, రాజారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, ఎన్ నారాయణరెడ్డి, పుష్పం సుధాకర్ రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుగినేపల్లిలో సీతారామాంజనేయ ఆలయ నిర్మాణానికి విరాళం



తనకల్లు, మేజర్‌న్యూస్ : తనకల్లు మేజర్ పంచాయతీ పరిధిలోని దుగినేపల్లిలో గ్రామంలో సీతారామాంజనేయస్వామి నూతన ఆలయ నిర్మాణ గ్రామస్తులు చేపడుతున్నారు. ఈ సందర్బంగానే ఆలయ నిర్మాణానికై భారతీయ జనతా పార్టీ సత్యసాయి జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు హసనాపురం చంటి రూ. 15వేలను శనివారం గ్రామంలోని ఆలయాన్ని సందర్శించి గ్రామస్తులకు విరాళం అందజేశారు. సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి చేయూత ఇవ్వాలని గ్రామస్తుల విన్నపం మేరకు విరాళం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. విరాళం అందజేసిన హసనాపురం చంటికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో దుగినేపల్లి నేసే జానకిరాం, ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ బాలాజీ, మైనార్టీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బాబాఫకృద్దీన్,ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి నరేష్ , ఎస్సీ మోర్చ జిల్లా కోశాధికారి సురేష్ ,మండల ఉపాధ్యక్షులు సురేంద్ర, ఆంజినేయులు, గ్రామస్తులు నరసింహులు, నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది రామ రాజ్యం

### – సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ అంజినప్ప



నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మరో మూడు నెలల్లో రామ రాజ్యం రాను న్నదని మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎద్దుల అంజినప్ప అన్నారు. శనివారం మండల కేం ద్రం లోని 4,5,6,7 వార్డు లలో ఇంటింటా కలియ తిరుగుతూ టిడిపి అధికారంలోకి వచ్చాక చేసే కార్యక్ర మాలు గురించి వివరించారు. ఆయన మాట్లా డుతూ కదిరి టిడిపి కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ఆదే శాలు మేరకు బాబు షురిటి.. భవిషత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండా లంటే రామరాజ్యం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయు డును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చంద్రన్న అని, వైకాపా అధినేత ప్రజలను మభ్య పెట్టీ అధికా రంలోకి వచ్చారని, మోస పూరిత హామీల తో ప్రజా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని జాబు రావాలంటే బాబు రావాలని, రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని, తెలు గుదే శం పార్టీని అధికారం లోకి తీసుకురావదానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బావాజీ, శ్రీరాములు, చంద్ర, పాల అంజి, ఆనంద్, మల్లి, ఇంతియాజ్, మాలిక్, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## మున్సిపల్ కార్మికులకు వస్త్రాలు పంపిణీ



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు జరిపిటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో దళవాయి వెంకట నారాయణ, వడ్డే సిమెంట్ పోలన్నలు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజక వర్గం లోని, మున్సిపాలిటీ,మండల పంచాయితీ కేంద్రాలలో గత కొద్దిరో జుల నుండికార్మికులు చాలీచాలని జీతాలతో, అనుభవిస్తున్న సమస్యలు తెలుసుకుని, కొద్ది రోజుల నుండి వివిధ సమస్యలపై సమస్య చేయుచున్న పుట్టపర్తి నియోజకవర్గ మున్సిపాలిటీ కార్మికులు చేయుచున్న సమ్మె కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యాసంక్రాంతి పండుగ పురస్కరించుకొని శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీ కార్మికులకు వస్త్రాల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక సహాయక కార్యక్రమాలు చేశామని, ఇకపై కూడా చేస్తామని వారు తెలిపారు. సేవా కార్యక్రమాలు చేయడంలో వడ్డెర్ల సంక్షేమ సంఘం ముందు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు దండగల మారెప్ప,నల్లమాడ మండలం గంగులప్ప, ఇందుకూరి పల్లి ఉత్తన్న,(శీరాములు, వెంకటరమణ, పుల్లప్ప, నాయకులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్

శింగనమల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆకులేడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారం అందడంతో తమ పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ శనివారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ.17040రూపాయలు, 4 మోటార్ సైకిల్, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిని కోర్టు కు హాజరు పరిచినట్లు తెలిపారు.



# అక్రమ మద్యం రవాణాను అరికడుతున్నాం : ఎస్సై

**మడకశిర మేజర్ న్యూస్ :** త్వరలో శాసనసభ ఎన్నికల పోరులో భాగంగా ఎన్నికల కమిషన్ , తమ శాఖా ఉన్నతాధికారుల ఆదేశం మేర కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో డైనమిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు ఎస్సై సాకే లోకేష్ తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రశాంతతకు విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలోనే గత కొద్ది రోజుల నుండి డైనమిక్ చెక్ పోస్ట్ ల ఏర్పాటు ద్వారా కర్ణాటక నుంచి అక్రమంగా సరిహద్దులు దాటిస్తున్న మద్య నిర్వాకులపై నిఘాను ముమ్మరం చేస్తూ మద్యం అక్రమ మార్గంలో తరలింపును అడ్డుకోవడం జరుగుతుం దన్నారు. నిరంతర ప్రక్రియలో భాగంగా ఇసుక అక్రమ దందా , మాట్కా , పేకాట కేంద్రాలపై దాడులను ముమ్మరం చేస్తు శాఖా పరంగా చర్యలు తీసుకోవడంలో భాగంగా కేసులు నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేశామ న్నారు. కాగా నెల రోజుల వ్యవధిలో 11 ఎక్సైజ్ కేసులు 12 మట్కా కేసులను నమోదు చేసామన్నారు. ఇందులో భాగంగానే నగర పంచాయతీ పరిధిలోని వద్ర పాళ్యం గ్రామానికి చెందిన డీలర్ నాగరాజు వద్ద నుండి కర్ణాటక రాష్ట్రంకు చెందిన ఓటి (180 ఎంఎల్) 17 మద్యం టెట్రా ప్యాకెట్ల స్వాధీనం చేసుకుని బైండ్ ఓవర్ కేసు నమోదు చేయడం జరిగింద న్నారు. మండల పరిధిలో ఎక్కడైన అసాంఘిక కార్యకలాపాలు జరుగు తుంటే పోలీసులకు



సమాచారం ఇచ్చి సహకరిం చాలని , సమాచారం ఇచ్చిన వారి పేర్లు గొప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## క్షయ, కుష్టు వ్యాధి ప్రారంభ దశ నుండే చికిత్స పొందాలి

### – జెడీ డాక్టర్ దేవ సాగర్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: క్షయ, కుష్టు వ్యాధి భారీన పడినవారు నిర్ల క్ష్యం వహించక ప్రారంభ దశ నుండి వైద్య సాయం పొందాలని, నిర్లక్ష్యం వహించిన తీవ్ర పరిణామాలకు గురికావాల్సి వస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ఈ వ్యాధుల నిర్మూలనకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నా యని, కుష్టు, అంధత్వ నివారణ రాష్ట్ర జాయింట్ డైరెక్ట ర్ డాక్టర్ దేవసాగర్ శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి పై నిర్వహించిన అవగాహన కార్యక్ర మంలో తెలిపారు. నిరక్షరాస్యత మూఢ నమ్మకాల కారణంగా కుష్టి వ్యాధి తమ ప్రారంభ భావించే వారని వ్యాధిగ్రస్తులను సమాజంలో అంటరాని వారిగా చూడడం జరిగేదన్నారు. కుష్టి వ్యాధి క్రిమి వలన సంక్రమిస్తుందన్నారు. వ్యాధి గ్రస్తులు తుమ్మి నా దగ్గర తుంపర్ల ద్వారా క్రిములు వ్యాపిస్తా యని అటువంటి వారికి సమీపంలో ఉండేవారు.తగు జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని , వ్యాధిగ్రస్తులకు గుర్తిం చడానికి ప్రత్యేక సర్వేలు పరీక్షలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. గత నెల 27 నుండి జనవరి 12 వరకు నిర్వహించే కుష్టి వ్యాధి నిర్ధారణ సర్వే కార్యక్రమాల ప్రగతిని, సర్వేలో గుర్తించిన వారి వివరాలను, వ్యాధిగ్రస్తులకు అంది స్తున్న సేవలను సిబ్బం ది నుండి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ తిప్ప య్య, స్థానిక పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర, సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి, ఫార్మసిస్ట్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

### – నల్లమాడ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్



అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని వివిధ వర్గాల ప్రజలు సంక్రాంతి పండుగను ప్రశాం తంగా జరుపుకోవాలని నల్ల మాడ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో ప్రజలు సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపు కోవాలన్నారు. గ్రామా ల్లో ఎవరైనా కోడిపం దాలు, జూదాలుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని సిఐ రాజేం ద్రనాథ్ యాదవ్ హెచ్చ రించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కర్ణాటక మద్యం, గుట్కా తదితర వాటిని కర్ణాటక నుంచి ఆంధ్రకు తరలిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుం టామన్నారు. పోలీసులు కర్ణాటక మద్యం, కోడి పందాలు, జూదం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్ప డుతున్న వారిపై ప్రత్యే క నిఘా ఉంచామని తెలిపారు. పండగ సందర్భంగా గ్రామాల్లో ఘర్షణలకు పాల్పడితే వారిపై కేసు నమోదు చేసి, బైండ్ వర్ చేస్తా మన్నారు. నల్లమాడ సర్కిల్ లోని ప్రజలకు, పోలీస్ సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## రైల్లో నుంచి పడి యువకుడికి తీవ్ర గాయాలు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పరాకువాండ్లపల్లి సమీపంలో ట్రైన్ లో నుంచి పడి యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళితే ఒంగోలుకు చెందిన ఏడుకొండలు తన కుటుంబముతో ధర్మవరంలో బిల్డర్ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. సంక్రాంతి పండగకు ధర్మవరం నుండి స్వగ్రా మమైన ఒంగోలుకు ట్రైన్లో వెళుతుండగా తనకల్లు సమీపంలోని పరాకు వాండ్లపల్లి వద్ద రాగానే డోర్ లో కూర్చొ ని నిద్రలో జారి కింద పడినట్లు బంధువులు తెలిపారు. భార్య బంధు వులు108 ద్వారా తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి మెరు గైన వైద్యం కోసం కదిరి ప్రభుత్వం తరలిం చారు. వివరాలు తెలియాల్సి ఉంది.

## బలిజలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి...

### – ఓడిసిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు : సంగా సుధాకర్



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: రాయలసీమను రతనాల సీమగా చెప్పు కుంటున్న మనం, శ్రీకృష్ణదేవరాయలు పాలనలో, వజ్రాలు, వైడూర్యా లు రాశులు పోసి, నీతి మైన పాలన అందించిన ఘన చరిత్ర శ్రీకృష్ణ దేవరా యలుదని తెదేపా నాయకులు, పాము దుర్తి సంగా సుధాకర్, గుర్తు చేశారు. శనివారం మండలం లోని జెర్రికుంటపల్లి గ్రామం వద్ద రహదారి సమీపంలో శనివారం బలిజల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ ఈ నియోజకవర్గంలో కుల జనాభా ప్రకారం బలిజలు ఎక్కువ ఉన్నారని, వారికి రాజకీయంగా ప్రాధాన్యత కల్పిం చాలని ఆయన కో రారు. ఏళ్ల తరబడి బలిజ కులస్తులు, రాజకీయపరంగా రాణించడానికి వేదిక లేక, ఎదురు చూస్తు న్నారని, ఇప్పటికైనా తెలుగుదేశం బలిజ లకు ప్రాధాన్యత కల్పించాలని పేర్కొన్నా రు. తన కుటుంబం ఆనాది నుండి రాజకీయ సేవ లు అందిస్తుందని గుర్తు చేశారు. అదేవి ధంగా ఓడిసిలో శ్రీకృ ష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తానని ఆయన అభయ మిచ్చారు. విగ్రహానికి కావలసిన అన్ని రకాల ఏర్పాట్లు తాను అందిస్తానని తెలి పారు. అందుకు సంబంధిత బలిజ కుల స్తులు ఆయనకు అభినందనలు తెలి పారు. కార్యక్రమంలో స్థానిక మండల బలిజ కులస్తులు యువ కులు, కదిరికి చెందిన బలిజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప గుడికి ప్రమిదలు బహుకరణ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్ర సమీపం లోని ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయానికి, గాజుగుంటపల్లి గ్రామా నికి చెందిన జోగి రుద్రా రెడ్డి కుటుంబ సభ్యులు ఇత్తడి ప్రమిదలను ( దీపాల)ను ఆలయ సంకల్పకులు, పచ్చర్ల ఆంజనేయులు నాయు డుకి బహుకరించారు. అందుకు గురుస్వామి ఆంజనేయులు నాయు డు వారికి అయ్యప్ప దీవెనలు ఉండి, కల కాలం సుఖ సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు.



# ప్రధానమంత్రి పర్యటన విజయవంతం చేయాలి : కలెక్టర్



నాసిన్ కేంద్రం వద్ద భద్రత చర్యలను పర్యవేక్షిస్తున్న అధికారులు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడి 16న శ్రీ సత్యసాయి జిల్లాలోని పాలసముద్రంలో పర్యటించనున్నారని, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శనివారం పాలసముద్రంలోని నాసిన్ కేంద్రం వద్ద, హెలిప్యాడ్, పలు భవనాలను, వాహనాల రాకపోకల తో పాటు పలు ఏర్పాట్లపై అడ్వాన్స్ సెక్యూరిటీ లాంచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి కార్యాలయం భద్రత అధికారి పీకే యాదవ్ ,డీఈజీ అమ్మిరెడ్డి, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి, ఎస్పి జి అధికారులు, జిల్లా అధికారులు ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు పటిష్టమైన భద్రతా చర్యలతో పాటు పర్యటన విజయవంతానికి కట్టుదిట్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తాత్కాలికంగా ఖరారైన ప్రోగ్రాం ప్రకారం ఈనెల 16న మధ్యాహ్నం ప్రధాని పాలసముద్రం చేరుకుని స్థానిక కార్యక్రమాల్లో పాల్గొన్న పిదప అదే రోజు సాయంత్రం తిరిగి వెళ్ళనున్నారని తెలిపారు. ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేని విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రధాన మంత్రి పర్యటనలో రాష్ట్ర గవర్నర్,ముఖ్యమంత్రి,కేంద్ర మంత్రులు కూడా పాల్గొనే అవకాశం ఉన్నందున వారికి కూడా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రత,రవాణా, వసతి,వైద్య సేవలు వంటివి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ సమన్వయంతో అవసరమైన చోట్ల స్వాగత తోరణాలు ఇతర హోర్డింగులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ తరపున అన్ని రకాల అత్యవసర వైద్య సౌకర్యాలతో కూడిన వైద్య బృందాలను,సరిపడిన మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సత్య సాయి విమానాశ్రయం, నాసిన్ హెలిపాడ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నాసిన్ కేంద్రం వద్ద జిల్లా సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్ర మంలో పాల్గొనే వారికి జిల్లా యంత్రాంగం తరపున పాస్ లు జారీ చేయాలని డిఆర్ఓ కు, మరియు పుట్టపర్తి ఆర్డీవో ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఆర్డీవోలు పుట్టపర్తి భాగ్య రేఖ, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం రమేష్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు


# అందరికీ ఆదర్శం.. సాయి మహేశ్వర సొసైటీ : నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్

## – వందలాది మంది ఆడపడుచులకు ఉచితంగా చీరల పంపిణీ





**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాయి మహేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రజాసేవలతో ముందడుగు వేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. గతంలోనూ ఎందరో పేద, మధ్య తరగతి కుటుంబాలకు విద్యా, వైద్య సేవలను అందిస్తూ తనదైన ముద్ర వేసుకుంది. అందులో భాగంగానే అనంతపురం ఆడపడుచులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ సాయి మహేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కే. మునిరత్నం పిలుపు మేరకు వారి కుటుంబ సభ్యులు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. త్వరలో విద్యా వైద్య ఉచిత సేవలను కూడా వెబ్సైట్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు తెలియజేశారు. మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమం శనివారం సొసైటీ తరఫున వేణుగోపాల్ నగర్ లోని సాయి బాబా దేవాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందంగా చీరలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ ఆలయ కమిటీ మెంబర్ జివి. రమణ, అనంతపురం నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ అనంతమ్మ, ఆలయ కార్యదర్శి ఎస్ఐ డి. నగేష్, వ్యాపారస్తుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు సద్వినియోగం చేసుకోండి

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని చోళసముద్రం, బిసలమానేపల్లి గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా కన్వీనర్ మేడకుర్తి హరి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అనేక సంక్షేమ పథకాలను అందజేసిందన్నారు.ఈ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలను పొందని వారి కోసమే వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా తీసుకు వచ్చారని ప్రతి ఒక్కరికి అధికారులు తెలియజేసి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేంద్ర,ఈఓఆర్డి శివన్న, ఏఓ శ్రీలత,పంచాయితీ కార్యదర్శిలు నాగేంద్ర, కిశోర్,బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి, విశ్వకర్మ కోఆర్డినేటర్ బద్రి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డి, నాయకులు నాగభూషణ, అమర్,గిరి తదితరులు పాల్గొన్నారు.



# లోకాయుక్త చైర్మన్‌ను కలిసిన ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ సభ్యులు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురానికి విచ్చేసినటువంటి లోకాయుక్త చైర్మన్ గౌరవ జస్టిస్ పి లక్ష్మిరెడ్డి ని మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ సభ్యులు రిటైర్ జిల్లా జడ్జ్ కృష్ణప్ప కలిశారు.

# లేపాక్షి ఆలయానికి ఫ్యాన్లు వితరణ..



లేపాక్షి మేజర్ న్యూస్:–ప్రపంచ ప్రఖ్యాతిగా పర్యాటక కేంద్రమైన లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయనికి చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పిడి మొరార్జీ యాదవ్ మూడు ఫ్యాన్ల ను శనివారం ఉదయం దేవాదాయ శాఖ సిబ్బందికి అందజేసారు. పర్యాటకులను, భక్తులను దృష్టిలో వుంచుకుని ఈ ఫ్యాన్లు వితరణ చేసినట్టు దాతలు పేర్కొన్నారు. ఫ్యాన్లును వితరణ చేసిన దాతలకు దేవాలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# అయోధ్య రాములోరి అక్షింతలు ఇంటింటా వితరణ..

నల్లమాడ, మేజర్ న్యూస్ : ఈనెల 22న అయో ధ్య రాములోరి ఆ లయం, స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ప్రారం భం సందర్భంగా అయోధ్య నుండి వచ్చిన ఆహ్వాన పత్రికలు, అక్షింతలను రామస్వామి గుడి యందు పూజా కార్య క్రమంలో నిర్వహించి నల్లమాడ గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి పలు వురు ప్రముఖులు జిల్లా ధర్మ ప్రచార కర్త బూరుగుల సుధాకర్ జిల్లా ఆర్ఎస్ఎస్ కన్వీనర్ ధూర్జటి లక్ష్మీ నరసింహారావు ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్య క్రమాలు నిర్వహించారు. మండ ల వ్యాప్తంగా ఉన్నభజన బృందాలు అయోధ్య శ్రీరాముని చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించి భజన పాటలతో గ్రామం మొత్తం తిరుగు తూ భజన కార్యక్ర మాలు నిర్వహిస్తూ అయోధ్య ప్రాణ ప్రతిష్ట అక్షింతల పంపిణీ చేయడం జరిగింది.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో జన్మల పుణ్యఫల ప్రధ కార్యక్రమాన్ని అయో ధ్యలో శ్రీరాముని దేవాలయం, స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్టకు దేశ నలుమూలల నుండి భక్తులు హాజరవు తున్నారని, అందులో భాగంగానే ఏ గ్రామం లో ఆ గ్రామంలోనే రాములోరి దేవస్థా నాలలో పూజా కార్య క్రమాలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని వారు కోరారు. కార్యక్రమంలో గోరంట్ల డివిజన్ ధర్మ ప్రచారం కర్త లక్ష్మీనారాయణ , తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కరణం రమేష్ ఆదిమూలం అశోక్ గుప్తా, రవీంద్ర గుప్తా, కండక్టర్ మనో హర్ , ఎల్ఐసి రమణ, పోరా కల రామాంజ నేయులు, పల్లపు శ్రీరాములు, రామ ప్ప,అరవింద్, గురు మూర్తి, నల్లమాడ మం డల భకులు, చెరు వాండ్లపల్లి,రాగానిపల్లి భజన బృందాలు, గ్రామ పెద్దలు, మహిళ భజన బృందాలు చెన్నమ్మ, రత్నమ్మ, పాల్గొన్నారు.



# అనారోగ్యంతో పంచాయతీ కార్మికుడి తండ్రి మృతి

### – నివాళులర్పించిన వైకాపా నాయకుడు ఆదినారాయణ నాయక్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం రుద్రం పేట గ్రామపంచాయతీ కార్మికుడు రామ కృష్ణ తండ్రి రామాంజి (90) అనారోగ్యంతో శనివారం మృతి చెందడంతో పంచాయతీ కార్మికుల ద్వారా రామంజి మృతి చెందిన విషయం తెలుసుకున్న సర్పంచ్ భర్త వైకాపా నాయకుడు ఆదినారాయణ నాయక్, పంచాయతీ సిబ్బందితో కలిసి రామంజి భౌతికకాయానికి పూలమాల వేసిన వాళ్లకు మంచి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడకండి మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# పేద ప్రజలకు అండ వైఎస్ఆర్ బీమా..

### – మృతి చెందిన యువకుడు కుటుంబానికి రూ.10 వేలు తక్షణ ఆర్థిక సాయం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎంతో అండగా సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకు వచ్చిన వైఎస్ఆర్ బీమా నిలుస్తుందని రుద్రంపేట గ్రామపంచాయతీ వైఎస్ఆర్ సీపీ నాయకుడు, సర్పంచ్ భర్త ఆదినారాయణ నాయక్ పేర్కొన్నారు. రుద్రం పేట పంచాయతీలో నివసించే గడ్డం మహేష్ బాబు గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. మృతుడు కుటుంబానికి వైఎస్ఆర్ భీమా వర్తించడంతో దహన సంస్కారాలకు మృతుడు భార్య కు రూ.10 వేలు ఆర్థిక సహాయం వైఎస్ఆర్ సీపీ నాయకుడు, సర్పంచ్ భర్త ఆది నారాయణ నాయక్, వెల్ఫేర్ అసిస్టెంట్ మంజు భార్గవితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలందరి కి వైఎస్ఆర్ బీమా ప్రీమియంను ప్రభుత్వం మీద చెల్లిస్తుందని ఒకవేళ ప్రీమియం చెల్లించని కుటుంబ పెద్ద ఏమైనా ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కుటుంబానికి చెందిన వారికి ప్రభుత్వం వైయస్సార్ బీమా కింద పరిహారం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గడ్డం మహేష్ బాబు గుండెపోటుతో మరణించడంతో మృతుడికి వైఎస్ఆర్ బీమా వర్తించడంతో దహన సంస్కా రాల కోసం తక్షణ సహాయం కింద మృతుడి భార్యకు రూ.10 వేలు అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆపద వేళల్లో బాధిత మిత్రుల కుటుంబాలకు వైయస్సార్ బీమా ఎంతో అండగా నిలుస్తుంది అన్నారు. కావున గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ పేర్లను బీమా పథకంలో నమోదు చేయించుకోవాలనీ తెలిపారు.

# మడకశిర ప్రాంతాన్ని దత్తత తీసుకున్న ట్రస్ట్‌కు గుండుమల కృతజ్ఞతలు..

మడకశిర మేజర్ న్యూస్ : అభివృద్ధిలో వెనుకబడి , రాష్ట్రంకు సరిహద్దులో వుంటు అభివృద్ధికి ఆమడ దూరంలో వుంటున్న మడకశిర నియోజకవర్గంను దత్తత తీసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో పయనింప చేస్తామంటూ శ్రీ ధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ నిర్వాహకులు , శ్రీ వీరేంద్ర హెగ్డే ముందు రావడాన్ని హర్షిస్తూ నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి స్వామి కృతజ్ఞతలుతెలిపారు. శనివారం ఈ తీపి కబురు అందించడానికి శ్రీ ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి ట్రస్ట్ డైరెక్టర్ దినేష్ రావడానికి మడకశిరకు రావడాన్ని పురస్కరించుకొని గుండుమల నివాసంలో ఆయనను ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ వెనకబడ్డ ప్రాంత మడకశిర నియోజక వర్గాన్ని శ్రీ క్షేత్ర ధర్మస్థల కేంద్రంకు వెళ్ళిన ప్రతిసారి గుండుమల దంపతులం శ్రీ ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి ట్రస్ట్ నిర్వాహకులు శ్రీ వీరేంద్ర హెగ్డే కు విన్నవిస్తూ వచ్చామన్నారు.సుదీర్ఘ కాలము అనంతరం ట్రస్ట్ నిర్వాహ కులు శ్రీ వీరేంద్ర హెగ్డే సానుకూలంగా స్పందిస్తూ మడకశిర ప్రాంతాన్ని దత్తత తీసుకొని అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారన్నారు . శ్రీ ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి ట్రస్ట్ దత్తత తీసుకోవడం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా వుంటున్న మహిళలకు, విద్యార్థులకు రైతులకు, యువతకు అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించబడనున్నాయని తెలిపారు. ట్రస్ట్ నియోజక వర్గంలో చేపట్టబోయే కార్యకలాపాలు త్వరలోనే మొదలు కానున్నాయిని చెప్పారు.శ్రీ ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి ట్రస్ట్ నియోజకవర్గంలో చేపట్టబోతున్న బృహత్ కార్యక్రమానికి నియోజ కవర్గంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవా ల్సిందిగా శ్రీ ధర్మస్థల మంజునాథ స్వామి గ్రామీణ అభివృద్ధి ట్రస్ట్ డైరెక్టర్ దినేష్, గుండుమల తిప్పేస్వామి, పిలుపునిచ్చారు.



# సీఎం జగన్ ఉద్యోగం ఊడగొట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధం

### – అంగన్ వాడీల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం మరింత ఉధృతం – సిపిఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గత నాలుగున్నర ఏళ్ల వైసీపీ పాలనలో సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అప్రజాస్వామిక , నిరంకుశ విధానాలతో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని, వచ్చే మూడు నెలల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి ఉద్యోగాన్ని ఊడగొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సిపిఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్ లో శనివారం ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ తో కలసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సీఎం జగన్ లక్షల కోట్లు ఖర్చు చేసి ప్రకటనలు వేసిస్తున్నాడే గాని ప్రజల సంక్షేమం దృష్టి సారించడం లేదని దుయ్యబట్టారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కరువు తీవ్ర రూపం దాల్చిన నేపద్యంలో ఆయా జిల్లాల్లో ప్రజలు గ్రామాలకు గ్రామాలు కర్నాటక,తెలంగాణ మహారాష్ట్ర, చెన్నై,కేరళ రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి సంక్షోభ పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సంక్రాంతి పండుగ బాగా జరుగుతోందని వలసలు ఏవీ లేవని సాక్షాత్తు సీఎం జగన్ చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని ఏకరువు పెట్టారు.రాష్ట్రంలో డిజిటల్ లైబ్రరీ ఏ జిల్లాలో ఉందో జగనే చెప్పాలన్నారు. నాడు నేడు కార్యక్రమం లో కొన్ని స్కూళ్లకు రంగులు వేయించింది వాస్తవమే అయినా రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షలా 10 వేల మంది విద్యార్థులు ఎందుకు బయటికి వెళ్ళిపోయారో సీఎం జగన్ చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. సీఎం సొంత ఇలాకా కడప జిల్లాలో అన్ని మండలాల్లో కరువు వచ్చిందని జిల్లా పరిషత్‌లో సైతం నిర్ధారించారని స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు కరువు మండలాలు ప్రకటించక పోవడం జగన్ సైకో తత్వానికి నిదర్శనమని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్షా 6 వేల మంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం నెల రోజులుగా ధర్నా చేస్తున్నా సీఎం జగన్ కు చీమ కుట్టినట్లైనా లేదని ఘాటుగా విమర్శించారు. వారితో ఆరు దపాలుగా చర్చలు జరిపి అంగన్వాడీలకు ఇచ్చిన మాట తప్పడమే కాకుండా వారిపై ఎస్మా ప్రయోగించడం సీఎం జగన్ నిరంకుశత్వానికి నిదర్శనమని విరుచుకు పడ్డారు. అంగన్వాడీలు 26 రోజులు సమ్మె చేస్తే ఎస్మా ప్రయోగించి ఉద్యోగాలు ఉడగొడుతానని సీఎం జగన్ బెదిరించడం రాష్ట్రంలో దుర్మార్గపు పాలన తలపిస్తోందని దుయ్యబట్టారు. సీఎం జగన్ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని అరాచక రాజకీయం చేస్తున్నాడని దుమ్మెత్తి పోశారు. బెదిరింపులతో అంగన్వాడీలను పనిలోకి పంపించాలని అనుకోవడం జగన్ అవివేకమని విమర్శించారు. రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ ను కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి పెనుకొండకు బదిలీ చేయడమే ఇందుకు నిదర్శనమని విరుచుకు పడ్డారు.కళ్యాణ దుర్గంలో పనికిరాని మంత్రి ఉషశ్రీ పెనుకొండలో ఎలా పని చేస్తుందో సీఎం జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో ఒక నియోజక వర్గంలో ఓడిపోయే నాయకున్ని 7 నియోజక వర్గాలకు ఎంపిగా నియమించడం జగన్ తుగ్లక్ పాలనకు నిదర్శనమన్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జనం తలపై చేతులు పెట్టడమే కాకుండా ముద్దులు పెట్టి హామీలు ఇచ్చాడని నేడు కండకావరంతో వారినే బెదిరిస్తున్నాడన్నారు. అంగన్వాడీల పట్ల సీఎం జగన్ దిగిరాకపోతే రాష్ట్రాన్ని స్తంభింప చేయడమే కాకుండా 26 జిల్లాల్లో బంద్ ప్రకటిస్తామని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, కేశవ రెడ్డి,నారాయణ స్వామి, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలు శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకోని ప్రభుత్వం

### – ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాలు శిథిలావస్థకు చేరుకున్న మరమ్మతులకు నిధులు విడుదల చేయలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు మండిపడ్డారు. శనివారం నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో జాన్సన్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో నీ సంక్షేమ వసతి గృహాలకు విద్యార్థులకు సరిపడా గదులు కానీ మరుగుదొడ్లు లేక అల్లాడుతున్న అటువైపు రాష్ట్ర ప్రభుత్వం కన్నెత్తి చూడడం లేదన్నారు. పిల్లల కనిపిస్తే మాత్రం నేను మీ మేనమామ అంటూ కట్టు కథలు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,50,000 మంది పైగా విద్యార్థులు ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్లో ఉంటున్నారు. రాష్ట్రంలో చాలా జిల్లాలో హాస్టల్లో భవనాలు సిద్ధలా వ్యవస్థలో చేరి కూలిపోతా ఉన్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే అనేక జిల్లాలలో నూతన భవనాలు ఏర్పాటు చేయాలని అధికారులకు వినతి పత్రాల ద్వారా ధర్నాల ద్వారా తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నాడు నేడు పనుల కింద నూతన భవనాలు నిర్మిస్తామని బహిరంగ సభలలో ప్రసంగాలు ఇస్తున్నారే తప్ప ఆచరణలో ఎక్కడ కూడా భవనాలు నిర్మించలేదని మండిపడ్డారు. విద్యార్థులకు పడుకోవడానికి కనీసం మంచాలు కూడా ఏర్పాటు చేయలేదన్నారు విద్యార్థులు నేలపై పడుకుంటా ఉన్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఏమో మెనూ ను పెంచారు కానీ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచలేదున్నారు. పెండింగ్లో ఉన్న కాస్మొటిక్ చార్జీలు ఇవ్వలేదు అని మండిపడ్డారు.హాస్టల్ లో గదులకు కనీసం వాకిలు కిటికీలు కూడా లేవన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోని హాస్టల్1విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహా యాదవ్ ,వెంకట్ నాయక్ ఆంజనేయులు, వంశీ జిల్లా కార్యవర్గ సభ్యులుఉమామహేష్, వినోద్ రాజేష్, హరుణ్ ,రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి : తెలుగు వృత్తి నైపుణ్య బృందం

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఎంపిక కావాలని తెలుగు వృత్తి నైపుణ్య బృందం అభిప్రాయపడింది. శనివారం సాయంత్రం పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు వృత్తి నైపుణ్య బృందం సభ్యులు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో ముఖాముఖిగా చర్చించారు. ఒక్క అవకాశం అని ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక వీటిని ఎలా స్వీకరిస్తారని బృందం సభ్యులు పల్లె రఘునాథరెడ్డిని ప్రశ్నించారు. ఈ ఏడాది జరిగే ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఎన్నికైన తరువాత ఐటి బాటలో రాష్ట్రం పయనిస్తుందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో ఓడిసి, అమడుగూరు మండలాల పరిధిలో వలసల నివారణకు ఎలాంటి చర్యలు చేపడతారు, అంగన్వాడీ కార్యకర్తలకు ఎలాంటి భరోసా కల్పిస్తారు అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ వలసల నివారణకు పరిశ్రమల ఏర్పాటుతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీ బృంద సభ్యులు గూనిపల్లికి చెందిన జూటూరు అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తాము నేడు ఉన్నత స్థానంలో ఉన్నామంటే అందుకు కారణం చంద్రబాబు నాయుడు అని, చంద్రబాబు నాయుడు ముందుచూపు కల వ్యక్తి అని పేర్కొన్నారు. మా లక్ష్యం గొప్ప విజనరీ కలిగిన చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చూడడమే అన్నారు.



# రైతు ధర్మ పోరాట సభను అడ్డుకోవడం పిరికితనం

## – జిల్లా సమన్వయ సారధి డాక రాజు



తాడిపత్రి మేజర్ న్యూస్ : చిత్తూరు జిల్లా పుంగనూరులో బిసి వై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జగన్ ప్రభుత్వం నిరంకుశ విధానాలపై శుక్రవారం ధర్మ పోరాట సభకు పిలుపునిచ్చారు. అయితే ధర్మపోరాట సభకు అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నా తీరును జిల్లా సమన్వయ సారధి డాక రాజు శనివారం తాడిపత్రి పట్టణంలోని తన నివాసంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ పోరాట సభను పోలీసులు అడ్డుకోవడం పిరికితనం అన్నారు. సభ కోసం ఏర్పాటుచేసిన స్టేజిని పోలీసులు ధ్వంసం చేయడం, బీసీవై నాయకుల పై, కార్యకర్తలపై వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. వైసిపి ప్రభుత్వం అండదండలతో పోలీసులు వివరిస్తున్న తీరు పై మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు ఎదురైన ధర్మ పోరాట నిర్వహించి తీరుతామని మా అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ కి ఎన్ని అడ్డంకులు ఎదురైన అండగా ఉంటామని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సిగ్గుచేటు..

## – సిపిఐ మండల కార్యదర్శి శివప్ప..



లేపాక్షి మేజర్ న్యూస్: గత కొద్దిరోజుల నుండి అంగన్వాడి కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్ప టికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి సిగ్గుచేటని సిపిఐ మండల కార్యదర్శి శివప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న అంగన్వాడీలకు సిపిఐ పార్టీ తరఫున మద్దతు తెలిపి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆయన మాట్లాడుతూ న్యాయమైన సమస్యల పరిష్కారాన్ని ప్రభుత్వం పట్టించుకోక పోవడం మంచి పద్ధతి కాదని సమస్య పరిష్కరించేంతవరకు పోరాటాల ఆగవని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# హిందూపురం నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : రైతులు తమ పండించిన పంటను ఇంటికొచ్చి సమయంలో రైతులందరూ సుభిక్షంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఆగ్రో చైర్మన్ మండల ప్రజలకు అలాగే నియోజకవర్గ ప్రజలకు భోగి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ వైఎస్ఆర్సిపి కన్వీనర్ సమన్వయకర్త హిందూపురం మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ రాజారెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిని ధ్వంసం చేశారని మహిళ ఫిర్యాదు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మల్లాపల్లికి చెందిన వైకాపా నాయకుల ప్రోత్సాహంతో తన ఇంటిని ధ్వంసం చేశారని రామాంజినమ్మ అనే మహిళ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. బాదితురాలు ఫిర్యాదు మేరకు తన భర్త 20సంవత్సరాల క్రితం తనను వదిలి వెళ్లిపోవడం జరిగిందని, నాటి నుండి తన తల్లి అయిన గంగమ్మతో కలిసి కూలి పనులు చేస్తు జీవనం సాగిస్తున్నానని ఆమె తెలిపింది. తన సంరక్షణార్థం తన తల్లి పేరు మీద ఇంటిని నా పేరు మీద వీలునామా రాయగా నాటి నుండి ఆ ఇంటిలోనే నివాసం ఉన్నానని ఆమె పేర్కొంది. అయితే నా తమ్ముడైన మల్లికార్జున ఒక హత్య కేసులో జైలు శిక్ష అనుభవించి అనంతరం విడుదలై వచ్చి ఇల్లు తన తాతకు చెందిన ఆస్తి అని అక్రమంగా ఇదే గ్రామానికి చెందిన సుబ్బమ్మ పేరు మీద రిజిస్టరు చేసి నాటినుండి ఇల్లును ఆక్రమించుకోవడానికి తనపై దౌర్జన్యం చేస్తున్నారని, అయితే ఈ ఆస్తిపై కోర్టులో కూడా కేసు నమోదు వేయడం జరిగిందని, ఈ విషయాలు పట్టించుకోకుండా నిన్నటి రోజున ఇంటి తలుపులను పీకి వేసి దౌర్జన్యం చేయడం జరిగిందని, అతని నుండి రక్షణ కల్పించాలని కోరుతు ఆమె పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.



# మంత్రి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ స్థాయి సమీక్షా సమావేశం





చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలంలోని మొరసలపల్లి, చాగలేరు, పలగలపల్లి, సోమగట్ట మరియు చిలమత్తూరు గ్రామ పంచాయితీలలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్, రాష్ట్ర గనులు, విద్యుత్ మరియు అటవీశాఖ మంత్రివర్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ స్థాయి సమీక్షా సమవేశంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా చాగలేరు గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని గ్రామ సచివాలయాల ద్వారా ప్రజల ఇంటివద్దకు సేవలను, పథకాలను అందిస్తూ అన్ని వర్గాల సాధికారత దిశగా పాలన సాగిస్తున్న నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని, రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ఇదేవిధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా చేరాలంటే మరొక్కసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, కార్యకర్తలు అందరూ ఈ దిశగా పార్టీ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి శాసన సభ సభ్యులు దుద్దెకుంట శ్రీధర్ రెడ్డి, హిందూపురము నియోజక వర్గ సమన్వయకర్త దీపిక, హిందూపురము పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ, మాజీ యం.యల్.ఎ అబ్దుల్ గని, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, చైర్ పర్సనలు, స్థానిక జడ్.పి.టి.సి, యం.పి.పి లు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు. చిలమత్తూరులో జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి అనూష, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు జగన్మోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఏపీ ఆగ్రో చైర్మన్ నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డి, బాలాజపల్లి రాజారెడ్డి, మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ మండలంలోని వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, మహిళలు అత్యధికంగా పాల్గొని సభను జయప్రదం చేశారు. అనంతరం నాగరాజు యాదవును మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అభినందిం చారు. వచ్చే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి గెలుపే ధ్యేయంగా అందరూ కార్యకర్తలు నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలియజేశారు.

# ఉచిత పశు వైద్య శిబిరం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బీద రెడ్డిపల్లి గ్రామం నందు రక్ష అకాడమీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు ఘోరాములు విడుదలకు బూటా ఎక్స్లూస్ గాలి కుంటి వ్యాధి వ్యాక్సిన్ డి వార్మింగ్ తదితర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పురుషోత్తం రెడ్డి, మిత్రులు జనార్దన్ రెడ్డి గంగయ్య రక్ష అకాడమీ కోఆర్డినేటర్ శాంతరాజు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కట్టాడాన్ని అడ్డుకున్న టిడిపి ఇన్చార్జ్ కందికుంట

**కదిరిటౌన్, మేజర్న్యూస్** : పట్టణంలోని అడపాలవీధి చలపతి స్కూల్ సమీపంలోని సర్వే నెంబరు 206లో ప్రభుత్వానికి సంబందించిన భూమిలో వైసీపీ నాయకుడు రాత్రికి రాత్రే అక్రమ ఇల్లు కట్టాడాన్ని చేపడుతండగా, ఈ విషయాన్ని తెలుసుకొన్న తెదేపా ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ అక్కడికి చేరుకొని, కట్టడాన్ని అడ్డుకోవడం జరిగింది. అనంతరం తెదేపా ఇన్చార్జ్ కందికుంట మాట్లాడుతూ గతంలో ఇదే స్థలంలో లైబ్రేరియన్ నిర్మించడానికి కేటాయించడం జరిగిందని, అధికార పార్టీకి చెందినఆ నాయకుడు అధికార బలంతో అక్రమంగా కబ్జాకు పాల్పడి, రాత్రివేళ నిర్మించడం జరుగుతోందని, ప్రభుత్వానికి సంబందించిన స్థలాలు ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజలకు ఉపయోగపడాలన్నారు. అధికార మదంతో రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టడంపై మండి పడ్డారు. ఇదే విషయం కోర్టులో కేసు పెండింగ్ ఉందని అక్రమంగా ప్రభుత్వ భూములలో కట్టాడాలు చేపడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విషయం తెలుసుకొన్న పట్టణ సీఐ నారాయణరెడ్డి సంఘటానా స్థలానికి పరిశీలించారు. అక్రమంగా నిర్మాణాలను చేపడుతున్న వైసీపీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలని టిడిపి ఇన్చార్జ్ డిమాండ్ చేశారు.

